విశాలాంధ్ర అనంతపురం/సత్యసాయి
www.visalaandra.com
కర్నూలు, సోమవారం 23, సెప్టెంబరు 2024

ఆదివారం ఆసుపత్రికి సెలవా...

విశాలాంధ్ర-పామిడి: మండల కేంద్రమైన పామిడి పట్టణంలోని ప్రభుత్వ సామాజిక ఆరోగ్య కేంద్రం (ఆసుపత్రి) ఉదయం 11 గంటలైనా వైద్య బృందం, సిబ్బంది కనపించక పోవడంతో ఆదివారం ఆసుపత్రికి సెలవా అంటూ రోగులు వెనుతిరిగి వెళ్లిపోతున్నారు. ప్రజల సౌకర్యార్థం గత ప్రభుత్వం రూ.5,15 కోట్లు మంజూరు చేసి చుట్టూ 4 మండలాల్లో లేనివిధ్ధంగా ఆసుపత్రిని నిర్మిస్తే అందుకు తగిన రీతిలో వైద్య బృందం లేదని, వైద్యులకు సేవాదృత్పదం అసలే లేదని ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. అనారోగ్యంతో రోగులు క్యూలో నిలబడి వుంటే డాక్టర్లు సెల్ ఫోన్లలో మాట్లాడుతూ వుంటారని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. వైద్యోనారాయణ అంటారని, ఆ పదానికి ఇక్కడ అర్థమేలేదంటున్నారు. 8 మంది వైద్యులు వుండగా ఆదివారం ఒకే ఒక్క డాక్టర్ వుండం ప్రజల దురదృష్టకరమంటున్నారు. 4 మండలాలకు ఈఆసుపత్రి ప్రధాన మైందని, దాదాపుగా రోజూ మూడు వందల మంది దాకా రోగులు వస్తుంటారని సమాచారం. గర్భిణీ స్త్రీలు, పురుగుల మందు తాగినవారు వస్తే పరిస్థితి సీరియస్‌గా ఉంటుందని, చిన్నదానికి పెద్దదానికి జిల్లా కేంద్రానికి రెఫర్ చేస్తుంటారని ప్రజలు రోగులు ఆక్రోశం వెల్లపుచ్చుతన్నారు. వీరి వైఖరి వల్ల మండలంలో ఆర్ఎంపి డాక్టర్లు పుట్టగొడుగుల్లా 38మంది పుట్టుకొచ్చారు వారి చేతుల్లో నెలకు ఒక్కరో ఇద్దరో ప్రజలు చస్తున్నారని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. గత ఐదేళ్ల కిందట ఇద్దరు డాక్టర్లు, సిబ్బంది తక్కువగా ఎంతోబాగా అన్ని రకాల వ్యాధులను చూసేవారన్నారు. ఇప్పుడున్న వైద్య బృందంకు ప్రభుత్వ మంటే లెక్కేలేదని, అందులో వైద్య ఆరోగ్య శాఖ మంత్రి మన జిల్లా వాసి అనేది ఏకోశాన లేదని రోగులు ఆవేదన వ్యక్తం చేశారు. సంబంధిత జిల్లా అధికారులు తక్షణమే స్పందించి ప్రజలను కాపాడాలని రాష్ట్ర మంత్రి సత్యకుమార్ చర్యలు తీసుకుని రోగులను ఆదుకోవల్సిన బాధ్యత ఎంతైనా ఉందని ప్రజలు కోరుతున్నారు.

చంద్రబాబు అభివృద్ధి వైపు నడిపిస్తున్నాడు : పల్లె

విశాలాంధ్ర- నల్లమాద: ముఖ్యమంత్రిగా బాధ్యతలు తీసుకున్న చంద్రబాబు నాయుడు అభివృద్ధి వైపు నడిపిస్తున్నారని పుట్టపర్తి నియోజకవర్గ ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి, మాజీ మంత్రి పల్లె రఘునాథ రెడ్డిలు పేర్కొన్నారు. మండలంలోని వేళ్ళమద్ది గ్రామంలో కూటమి ప్రభుత్వం వంద రోజులు పూర్తి చేసుకున్న సందర్భంగా కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ చంద్రబాబు నాయకత్వంలో కూటమి ప్రభుత్వం వచ్చి వంద రోజులు పూర్తి చేసుకున్న సందర్భంగా ప్రజలకు చేసిన అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలు అమలు చేశామని తెలిపారు. గత ఐదేళ్లలో జగన్ ఓ ఉద్యోగం, ఓ పరిశ్రమ తెచ్చిన దాఖలాలు లేవన్నారు. త్వరలో నియోజకవర్గంలోని కొత్తచెరువు ఓడి చెరువు నల్లమాడ అమడుగురు బుక్కపట్నం మండలాల్లో అన్నా క్యాంటీన్లను ప్రారంభిస్తామని తెలిపారు. నల్లమడ మండలానికి ప్రస్తుతం రూ.3 కోట్లతో ఉపాధి హామీ పథకం కింద సీసీ రోడ్లు మంజూరు అయ్యాయని తెలిపారు. నియోజకవర్గంలోని నిరుద్యోగులకు ఉద్యోగాలు కల్పించే దిశగా ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి అమరరాజా బ్యాటరీ యాజమాన్యంతో మాట్లాడి ఇప్పటికే 102 మందికి ఉద్యోగాలు కల్పించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో డీఈఓ మీనాక్షి, సర్పంచ్ బొజ్జే నాయక్, తహశీల్దార్ రంగనాయకులు, ఎంపీడీవో కొండన్న, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

సుపరిపాలన చంద్రబాబుతోనే సాధ్యం : ఎమ్మెల్యే ఎంఎస్ రాజు

విశాలాంధ్ర - అగళి: చంద్రబాబుకు రాష్ట్ర అభివృద్ధి, సంక్షేమం రెండు కళ్లు లాంటివని, ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను దశలవారీగా అమలు పరచడం జరుగుతుందని ఎమ్మెల్యే ఎంఎస్ రాజు అన్నారు. మండలంలోని కోడిపల్లి గ్రామంలో ఇది మంచి ప్రభుత్వం కార్యక్రమంలో ఎమ్మెల్యే ఎంఎస్ రాజు పాల్గొన్నారు. తోలుత ఐసీడీఎస్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన స్టాలను పరిశీలించి గర్భావతులకు శ్రీమంతం నిర్వహించారు. అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో అయన మాట్లాడుతూ కానీ కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే పంచాయతీలకు నిధులు విడుదల చేసి గ్రామ పంచాయతీల అభివృద్ధికి బాట వేసారన్నారు. మడకశిర నియోజకవర్గానికి రాళ్లపల్లి, రత్నగిరి రిజర్వాయర్లు, వక్క మార్కెట్ మంజూరు చేయడం జరిగిందన్నారు. సంపదను సృష్టించి రాష్ట్రాన్ని అభివృద్ధి బాటలో నడిపిస్తున్న గొప్ప వ్యక్తి ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యదర్శి శ్రీనివాస్ మూర్తి, క్లాస్-1 కాంట్రాక్టర్ జయప్ప, జెడ్పీటీసీ ఉమేష్, కన్వీనర్ కుమార్ స్వామి, తహసీల్దార్ సుబ్బారావు, సర్పంచ్ నరసింహమూర్తి, మాజీ సింగల్ విండో అధ్యక్షులు శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

చామలూరులో ఇది మంచి ప్రభుత్వం

హాజరైన ఎమ్మెల్యే బండారు శ్రావణి

విశాలాంధ్ర-శింగనమల: నార్పలమండల పరిధిలోని చామలూరు గ్రామంలో ఆదివారం ఇది మంచి ప్రభుత్వం కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే బండారు శ్రావణిశ్రీ పాల్గొని సీసీ రోడ్ల నిర్మాణానికి భూమిపూజ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ త్వరలోనే నియోజకవర్గ యువత కోసం జాబ్ మేళా ఏర్పాటు చేస్తామని ప్రకటించారు. గ్రామాల వారీగా సీసీ రోడ్ల అభివృద్ధి పనులు ప్రారంభిస్తు న్నామన్నారు. ఈ కార్యక్రమంలో టీడీపీ రాష్ట్ర కార్యదర్శి ఆలం నరసా నాయుడు, మాజీ ఎంపీపీ ఆకుల అరుణ, మండల ప్రత్యేక అధికారి రామసుబ్బారెడ్డి, తాహసిల్దార్ అరుణకుమారి, ఎంపీడీవో దివాకర్, టీడీపీ నాయకులు బాబు, వెంకట నరసా నాయుడు,ఆకుల ఆంజనేయులు, ప్రతాప్ చౌదరి, ఆకుల ప్రసాద్, ఆకుల విజయ్‌కుమార్, తెలుగు యువత నాయకుడు చంద్రబాబు, ఆకుల అనిల్ జనసేన నాయకులు గంజిగుంట రామకృష్ణ, తుపాకుల విజయ భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

కూటమి ప్రభుత్వంతోనే సంక్షేమం అభివృద్ధి

విశాలాంధ్ర-యాడికి: కూటమి ప్రభుత్వంతోనే సంక్షేమం, అభివృద్ధిలో రాష్ట్రం ముందు కెళ్తుందంటూ మండల కేంద్రంలోని పాత పోలీస్ స్టేషన్ సర్కిల్ నుండి మెయిన్ బజార్, బస్టాండ్ సర్కిల్ ప్రధాన కూడలి వరకు ఇది మంచి ప్రభుత్వం కార్యక్రమం ఆదివారం నిర్వహించినారు. సచివాలయ సిబ్బంది, కూటమినేతలు ఇంటింటికి వెళ్లి ప్రభుత్వ పథకాలపై అవగాహన కల్పిస్తూ కరపత్రాలు పంపిణీ చేశారు. కార్యక్రమంలో టీడీపీ మండల కన్వీనర్ రుద్రమ నాయుడు, మాజీ ఎంపీపీ వేలూరు రంగయ్య, టీడీపీ టౌన్ ప్రెసిడెంట్ ఆదినారాయణ, జనసేన మండల కన్వీనర్ కోడి సునీల్ కుమార్, తెలుగు యువత నాయకులు తాండ్ర విక్రమ్, మాజీ ఎంపీటీసీ దడియాల ఆది, సెల్ పాయింట్ చాంద్, బీజేపీ మండల అధ్యక్షుడు చింతా చౌదయ్య కిసాన్ మోర్చా అధ్యక్షుడు జగదీష్ బిజెపి కొకన్వీనర్ పొట్టే గంగాధర్ పాల్గొన్నారు.

ఘనంగా కేజీబీవీ పాఠశాల వార్షికోత్సవం

విశాలాంధ్ర-రొళ్ల: ఆవినకుంట గ్రామంలో గల కస్తూర్బా గాంధీ పాఠశాల, జూనియర్ కళాశాల 15వ వార్షికోత్సవాన్ని ఎస్‌వో మున్వర్ జాన్ అధ్యక్షతన ఆదివారం ఘనంగా జరుపుకున్నారు. ముఖ్య అతిథిగా మండల టీడీపీ కన్వీనర్ దాసిరెడ్డి హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కేజీబీవీ పాఠశాలలో విద్యార్థినిలు ఎంతో క్రమశిక్షణతో, పాఠశాల ఆవరణాన్ని పరిశుభ్రంగా ఉంచుకున్నారన్నారు. ఇదే పాఠశాలలో చదివిన ఎల్కేపల్లి గ్రామానికి చెందిన మేఘన ఎంసెట్‌లో ఉత్తమ ప్రతిభను కనబరిచి బీఏఎంఎస్ సీటును సాధించిందని, మండలానికి పాఠశాలకు మంచి పేరు తెచ్చిందన్నారు

పారిశుధ్య కార్మికులకు ఉచిత వైద్య శిబిరం

విశాలాంధ్ర-పుట్టపర్తి: పుట్టపర్తి మున్సిపల్ పారిశుధ్య కార్మికులకు వారి కుటుంబ సభ్యులకు మిషన్ స్వచ్ఛ ఆంధ్ర కార్పొరేషన్ వారి ఆధ్వర్యంలో పుట్టపర్తి మున్సిపాలిటీలో సోమవారం ఉచిత వైద్య శిబిరం ఏర్పాటు చేయనున్నట్లు ఆదివారం మున్సిపల్ కమిషనర్ ప్రహ్లాద ఒక ప్రకటనలో తెలిపారు. మున్సిపాలిటీ వెనకవైపు ఉన్న ఆర్ వి జానకి రామయ్య కళ్యాణం మండపంలో శిబిరం ఉంటుందన్నారు. కార్యక్రమానికి పుట్టపర్తి ఎమ్మెల్యే పల్లె సింధూరరెడ్డి, మున్సిపల్ చైర్మన్ తుంగ ఓబుళపతి, పాల్గొంటారన్నారు. ఈ కార్యక్రమాన్ని మున్సిపల్ కౌన్సిలర్లు, కో ఆప్షన్ సభ్యులు, పురపాలక సిబ్బంది, కార్యాలయం సిబ్బంది పాల్గొని విజయవంతం చేయాలని కోరారు.

ఏపీ హంస జిల్లా కార్యవర్గం ఎన్నికలు ఏకగ్రీవం

విశాలాంధ్ర-అనంతపురం: జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి కార్యాలయ సమావేశ భవనంలో ఆదివారం ఏపీ హెల్త్ అడ్మినిస్ట్రేషన్ మెడికల్ సర్వీసెస్ అసోసియేషన్ ఎన్నికలు నిర్వహణ జరిగింది. ఈ ఎన్నికలు ఏకగ్రీవంగా నిర్వహించారు. చిత్తూరు జిల్లా ఏపీ హంస అధ్యక్షులు ఆర్.రాజా ఎన్నికల అధికారిగా, ఎం.పామన్న పరిశీలకులుగా వ్యవహరించిన ఈ కార్యక్రమంలో నూతన జిల్లా కార్యవర్గం ఏర్పాటు చేశారు. నూతన కార్యవర్గం ఎస్ఎండీ షఫీ, జిల్లా అధ్యక్షుడు ఎస్.వేణుగోపాల్, ప్రధాన కార్యదర్శి పి.లక్ష్మీ-అసోసియేట్ ప్రెసిడెంట్ ఉపాధ్యక్షులుగా జి సుజాత, ఏ . రవీంద్ర ఎం పి హెచ్ ఎస్ పి.నాగలక్ష్మి ,దేవి, కె అరుణ కుమారి, ట్రెజరర్ గా ఈశ్వరయ్య, వెంకట కృష్ణ మూర్తి.మరియు జాయింట్ సెక్రెటరీలుగా పి లత , రాఘవేంద్ర రెడ్డి, వాణి నాయుడు, ఎం.నాగలక్ష్మి ,ఆర్గనైజింగ్ సెక్రెటరీ గా మహేంద్ర బాబు మరియు మహిళా విభాగ సెక్రెటరీగా పద్మజ, పబ్లిసిటీ సెక్రెటరీన పద్మావతి. ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు చేశారు.

మహిళలు ఉచిత శిక్షణను సద్వినియోగం చేసుకోండి..

విశాలాంధ్ర-పెనుకొండ: నగర పంచాయతీ పరిధిలోని గొర్రెల పెంపక క్షేత్రం వద్ద త్రిపుర రిసార్ట్ యజమాని బీజేపీ సభ్యత్వ నమోదు బాధ్యుడు డాక్టర్ గోపీనాథ్ మహిళల కోసం పట్టణ, గ్రామీణ, మహిళలు బ్యూటీషియన్, పార్లర్, నిర్వహణకు సంబంధించి పది రోజులపాటు నిర్వహించే ఉచిత శిక్షణను సద్వినియోగం చేసుకోవాలని డాక్టర్ గోపీనాథ్ పిలుపునిచ్చారు, 23వ తేదీ నుంచి అక్టోబర్ 3 తేదీ వరకు త్రిపుర రిసార్ట్లో శిక్షణ ఉంటుందని, శిక్షణ పొంది మహిళలు తమ ఉపాధి అవకాశాలు మెరుగుపరుచుకోవాలన్నారు. మరిన్ని వివరాల కోసం 6304459524, 9346132115లను సంప్రదించాలని కోరారు.

పెనుగొండలో మూర్ఛ వ్యాధి చికిత్సా శిబిరం

విశాలాంధ్ర-పెనుకొండ: జన విజ్ఞాన వేదిక పెను కొండ జోన్ కమిటీ ఆధ్వ ర్యంలో 7వ మూర్ఛ వ్యాధి చికిత్సా శిబిరము ఆదివారం పెనుకొండలోని ఘనగిరి పాఠశాలలో నిర్వహించారు. ఈ శిబిరం నందు 31 మంది వ్యాధిగ్రస్తులకు డా.రోహిల్ కుమార్ చికిత్స చేశారు. ఈ కార్యక్రమంలో హరి, నబీ, ఇమ్రాన్, సభ్యులు రాజశేఖర్, రమేష్, జయచంద్ర, ఇలియాజ్, బాబా, యశ్వంత్, ల్యాబ్ బాబు పాల్గొన్నారు.

ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించిన కర్ణాటక మంత్రి

విశాలాంధ్ర-కొత్తచెరువు: మరుకుంటపల్లి గ్రామంలో ఇటీవల నిర్మించిన కొంటెమ్మ దేవి ఆలయంలో కర్ణాటక రాష్ట్ర రవాణా శాఖ మంత్రి రామలింగారెడ్డి, మడకశిర ఎమ్మెల్యే ఎంఎస్ రాజులు ఆదివారం ప్రత్యేక పూజలు నిర్వహించుకున్నారు. గ్రామ ప్రజలు వారిని ఘనంగా సన్మానించారు. దాతల సలహారంతో గ్రామంలో ఈ ఆలయాన్ని నిర్మించినందుకు వారికి అభినందనలు తెలిపారు. అనంతరం బోనాలు అన్నదాన కార్యక్రమంలో వారు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ నాయకులు వెంకట రాముడు, మంజునాథ్, హనుమంతు, బుక్కపట్నం మాజీ సర్పంచ్ యశోద, గ్రామస్తులు పాల్గొన్నారు.

మాలగుండ్ల శంకరనారాయణ నాయకత్వాన్ని బలపరుస్తూ సమావేశం

విశాలాంధ్ర- పెనుకొండ: నియోజకవర్గం పరిగి మండలానికి చెందిన వైసీపీ సర్పంచ్‌లు పరిగి శివశంకర్ శాసనకోట నరసింహా రెడ్డి, ఎర్రగుంట్ల బాలకృష్ణ, మోద అరుణ అంజి, శీగుపల్లిలక్షన్న, ధనాపురం ప్రభాకర్, నర్సాపురం రామచంద్రప్ప, ఎస్ఆర్ పల్లి ఉపసర్పంచ్ మోరళిమోహన్ రెడ్డి ఎంపీటీసీలు మోద నారాయణరెడ్డి, హనుమంతప్ప, కోడిగిన హళ్లిరాము చిక్కన్న, అంజి, శిరేకోళం రాము, శ్యాసనకోట బాలాజీ, రామాంజినేయులు, శ్రీరంగరాజుపల్లి శ్రీనివాసులు, నాయకులు మోహన్ మోద, పిట్ట గుండ్లపల్లి రామాంజి, హరి, జయప్ప, మంజునాథ్, నాగరాజు, నారాయ ణస్వామి, కాలువపల్లి అశ్వర్థప్ప తదితరులు ఆత్మీయ సమావేశం ఏర్పాటు చేసుకొన్నారు. పెనుకొండ నియోజకవర్గంలో వైసీపీ పూర్వవైభవం తీసుకురావటానికి మాలగుండ్ల శంకర నారాయణ నాయకత్వాన్ని బలపరచాన్నారు. మాజీ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి దృష్టికి తీసుకువెళ్లాలని తీర్మానించుకుని పెనుకొండ పట్టణంలో మాజీ మంత్రి మాలగుండ్ల శంకరనా రాయణ తన సగృహంలో మర్యాదపూర్వకంగా కలసి శంకర్నారాయణకు మద్దతు తెలిపారు.

ఘనంగా పరిటాల శ్రీరామ్ జన్మదిన వేడుకలు

విశాలాంధ్ర - జేఎన్టీయూఏ: తెలుగుదేశం పార్టీ ధర్మవరం ఇంచార్జ్ పరిటాల శ్రీరామ జన్మదిన వేడుకలను ఆదివారం టిఎన్ఎస్ఎఫ్ ఆధ్వర్యంలో శ్రీకృష్ణదేవరాయ విశ్వవిద్యాలయం ముఖద్వారం వద్ద రెక్టర్ ఆచార్య వెంకట్ నాయుడు కేక్‌కట్ చేసి జన్మదిన వేడుకలను నిర్వహించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. ప్రజల హృదయాలను గెలుచుకున్న యువ నాయకుడు పరిటాల శ్రీరామ్ అని అన్నారు. కార్యక్రమంలో టిఎన్ఎస్ఎఫ్ నాయకులు పాల్గొన్నారు.

రక్తదాన శిబిరం

విశాలాంధ్ర-ముదిగుబ్బ: ధర్మవరం నియోజకవర్గ టీడీపీ ఇంచార్జ్ పరిటాల శ్రీరామ్ జన్మదిన సందర్భంగా మండల కేంద్రంలోని ప్రభుత్వ బాలికలు ఉన్నత పాఠశాల, టీడీపీ క్లస్టర్ ఇంచార్జ్ తుమ్మల మనోహర్ ఆధ్వర్యంలో పరిటాల శ్రీరామ్ ట్రస్ట్ ద్వారా రక్తదాన శిబిరం నిర్వహించారు. ఈ సందర్భంగా టీడీపీ నాయకులు తుమ్మల మనోహర్ మాట్లాడుతూ పరిటాల రవీంద్ర వార సునిగా, ధర్మవరం నియోజకవర్గ టీడీపీ ఇన్చార్జిగా, రాష్ట్ర అధికార ప్రతినిధిగా పార్టీకి విశేష సేవలు అందిస్తున్న పరిటాల శ్రీరామ్ పుట్టిన రోజుని పార్టీ నాయకులు, కార్యకర్తలు కలిసి జరుపుకోవడం ఆనందదాయకంగా ఉందన్నారు.

తాడిమర్రిలో శ్రీరామ్ జన్మదిన వేడుకలు

విశాలాంధ్ర-తాడిమర్రి: మండల కేంద్రంలో కురుబవీధిలో ఆదివారం రోజున పరిటాల శ్రీరామ్ జన్మదిన వేడుకలు అంగరంగ వైభవ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీ ఆకులేటి అశ్వత్, పూల ఓబయపల్లి, తాడిమర్రి తెలుగు మహిళా నాయకురాలు రేణుక, ధర్మవరం బీజేపీ అసెంబ్లీ ఇంచార్జ్ గంగులకుంట గోపాల్ రెడ్డి, మండల తెలుగుదేశం నాయకులు రామానాయుడు, రవీంద్రారెడ్డి, దుర్గప్ప, బిజెపి పోతలయ్య తదితర నాయకులు, కార్యకర్తలు కలిసి తాడుమర్రి గ్రామంలో కురుబ వీధిలో పరిటాల శ్రీరామ్ జన్మదిన వేడుకలు నిర్వహించారు.

ముదిగుబ్బలో..

విశాలాంధ్ర-ముదిగుబ్బ : ధర్మవరం నియోజకవర్గ టీడీపీ ఇంచార్జ్ పరిటాల శ్రీరామ్ జన్మదినాన్ని పురస్కరించుకుని ముదిగుబ్బ టీడీపీ ఆధ్వర్యంలో పార్టీ నాయకులు, శ్రేణులు, శ్రీరామ్ జన్మదినాన్ని ఘనంగా జరుపుకున్నారు. అనంతరం మండల కేంద్రంలో నాలుగు రోడ్ల కూడలి సర్కిల్ ఎన్టీఆర్ విగ్రహం దగ్గర టీడీపీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు మధ్య కేక్ కట్ చేసి పరిటాల శ్రీరామ్ జన్మ దినాన్ని ఆనందంగా జరుపుకున్నారు. ఈ కార్యక్రమంలో కరణం ప్రభాకర్ నాయుడు, రమేష్ బాబు, తుమ్మల మనోహర్, సోమల ప్రకాష్ నాయుడు, తుమ్మల నాయుడు, అశ్వర్థ రెడ్డి,కోట్ల బాబి,వినోద్ బాబు,తుమ్మల సూరి, చికెన్ తిరుపాల్, చిన్నగాని నరసింహ యాదవ్, నంద, బుర్ర చంద్ర, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

ఉచిత మెగా మెడికల్ క్యాంపు ప్రారంభించిన మంత్రి సవితమ్మ

విశాలాంధ్ర-గోరంట్ల: పట్టణంలోని శ్రీ వాసవి మహల్ నందు ఆదివారం ఉచిత మెగా మెడికల్ క్యాంపును ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు బలరాం గుప్తా ఆధ్వర్యంలో జరిగింది. తల్లిదండ్రులు వెంకట లక్ష్మమ్మ, నూకల ఈశ్వరయ్య గుప్తాల చారిటబుల్ ట్రస్ట్ వారి ఆర్థిక సాయంతో యాస్టర్ ఆర్‌వీ హాస్పిటల జేపీ నగర్ బెంగళూరు వారి ఆధ్వర్యంలో మెడికల్ క్యాంపు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా రాష్ట్ర బీసీ సంక్షేమం చేనేత జౌళి శాఖ మంత్రి సవిత హాజరై, మెడికల్ క్యాంపును ప్రారంభించారు. ఈ వైద్య శిబిరంలో గుండెకు సంబంధించి, నరములకు, ఎముకలకు, సాధారణ, ఆరోగ్య సమస్యలు, స్త్రీలకు సంబంధించిన ఆరోగ్య సమస్యలు, కంటి సంబంధిత వ్యాధులు, ఈఎన్‌టీ సమస్యలు సంబంధించి వైద్య పరీక్షలు చేశారు.

సిమెంట్ రోడ్డు ప్రారంభం

విశాలాంధ్ర-గోరంట్ల: పట్టణంలోని శివాలయం కాలనీలో ఎన్నికల ప్రచార కార్యక్రమంలో భాగంగా సవితను వార్డు ప్రజలు గెలిపిస్తే మంత్రికి కానుకగా ఇస్తానని చెప్పిన హామీ ఇచ్చారు. దీంతో మేస్రీ బాలాజీ వాటర్ ప్లాంట్ యజమాని ముద్దరంగప్ప తన సొంత నిధులతో రూ. 2.50 లక్షలతో సిమెంట్ రోడ్డును వేసి మంత్రిచే ప్రారంభం చేయించారు. ద్విచక్ర వాహనంపై మంత్రి మొదటి సారి వెళ్లారు. ఈ కార్య క్రమంలో టీడీపీ మండల కన్వీనర్ సోమశేఖర్, బాల కృష్ణ చౌదరి, ఉత్తమ రెడ్డి, నరేష్ కుమార్, నిమ్మల శ్రీధర్, మాజీ సర్పంచ్,చంద్ర సుధాకర్ రెడ్డి,కన్నా రెడ్డి, వేణుగోపాల్, జయరాం, ఉమఖాన్, బెల్లాల చెరువు చంద్ర, మచ్చ అశోకు, చెన్నారెడ్డి, నిమ్మల సుధాకర్, అజ్మతుల్లా, గిరిధర్‌గౌడ్, పచ్చ అశోక్, హరి, శ్రీనివాసులు తదితరులు పాల్గొన్నారు.

పేదల ఆరోగ్యానికి ప్రభుత్వం పెద్దపీట

ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్

విశాలాంధ్ర-అనంతపురం: పేద ప్రజల ఆరోగ్యం విషయంలో ప్రభుత్వం ఎన్నో మార్పులు తీసుకొచ్చి వైద్య సేవలందిస్తోందని అర్బన్ ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ అన్నారు. ప్రస్తుతం ఉన్న జనాభాకు అనుగుణంగా ప్రభుత్వ వైద్య సేవలతో పాటు ప్రైవేటు ఆసుపత్రులు, స్వచ్ఛంద సంస్థల సేవలు అవసరమని ఆయన అభిప్రాయపడ్డారు. ఆదివారం నగరంలో అమ్మటీం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఉచిత వైద్య శిబిరాన్ని దగ్గుపాటి ప్రారంభించారు. టీడీపీ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి జకీవుల్లాతో పాటు పలువురి ఆధ్వర్యంలో ఈ వైద్య శిబిరంలో పాల్గొన్నారు. ఎస్వీఎస్ ఆసుపత్రి సహకారంతో అమ్మ టీం అధ్యక్షుడు షేక్షావలి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన శిబిరంలో అనేక రకాల పరీక్షలతో పాటు ఉచితంగా వైద్యం, మందులు పంపిణీ చేశారు. ఈ వైద్య సేవలను ఎమ్మెల్యే దగ్గుపాటి పరిశీలించారు. ఈ కార్యక్రమంలో మాజీ మున్సిపల్ చైర్మన్ నూర్ మహమ్మద్, టీడీపీ మైనార్టీ సెల్ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి సైపుద్దీన్, అర్బన్ బ్యాంక్ డైరెక్టర్ కృష్ణ కుమార్, మాజీ కార్పొరేటర్ పావురాల చంద్రశేకర్, టిఎన్టియుసి జిల్లా అధ్యక్షుడు పోతుల లక్ష్మీ నరసింహులు, మైనార్టీ నాయకులు సాధిక్, డిష్ ప్రకాష్, అమ్మ టీమ్ సభ్యులు, టిడిపి నాయకులు తదితరులు పాల్గొన్నారు.ఏటిపి 27:

తరగతి గది.. ప్రజాస్వామ్యానికి పునాది



విశాలాంధ్ర - జేఎన్టీయూఏ: తరగతి గది ప్రజాస్వామ్యానికి పునాది అని శ్రీకృష్ణదేవరాయ విశ్వవిద్యాలయం తెలుగు ప్రొఫెసర్ జి.బాలసుబ్రమణ్యం అన్నారు. ఆదివారం ఏపీటీఎఫ్ 20వ జిల్లా మహాసభ సమావేశం జిల్లా అధ్యక్షుడు శ్రీనివాస్ రెడ్డి అధ్యక్షతన ఉపాధ్యాయ భవనంలో ఘనంగా నిర్వహించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ బడుల సంరక్షణకు అధ్యాపకు సంఘాలు నిరంతరం కృషి చేయాలని, అధ్యాపకులు నిరంతర విజ్ఞాన సాధన, పరిశోధన, సాంకేతిక, విద్యార్థుల ఆలోచనలు మార్పు సమాజ అభ్యున్నతకు తోడ్పడును అందించాలన్నారు. నిరుపేదల, నిరాశ్రయులకు అక్షర విజ్ఞానాన్ని అందించే అద్భుత అవకాశం ప్రభుత్వ ఉపాధ్యాయులకు మాత్రమే దక్కుతుందని అన్నారు. ఉత్తమ ఉపాధ్యాయులను సన్మానించారు. కార్యక్రమంలో రవి శ్రీనివాస్, రాష్ట్ర పూర్వ ప్రధాన కార్యదర్శి కులశేఖర్‌రెడ్డి, ఉపాధ్యక్షుడు వెంకటసుబ్బయ్య, రాష్ట్ర కార్యదర్శి మహమ్మద్ రఫీ, జిల్లా గౌరవ అధ్యక్షులు వరప్రసాద్, కమిటీ సభ్యులు సత్యప్రసాద్, వెంకట్ రెడ్డి, జిల్లా అసోసియేట్ అధ్యక్షుడు పోతులయ, అశోక్ నాయక్ పాల్గొన్నారు.

ఘనంగా పరిటాల శ్రీరామ్ జన్మదిన వేడుకలు

విశాలాంధ్ర-రాప్తాడు: ధర్మవరం నియోజకవర్గ ఇన్‌ఛార్జి పరిటాల శ్రీరామ్ జన్మదిన వేడుకల్ని రాప్తాడు, ధర్మవరం నియోజకవర్గాల్లో పెద్ద ఎత్తున వేడుకలు నిర్వహించారు. అన్ని ప్రాంతాల్లో శ్రీరామ్‌కు జన్మదిన శుభాకాంక్షలు చెబుతూ అభిమానులు, నాయకులు కార్యకర్తలు ఎక్కడికక్కడ వేడుకలు నిర్వహించారు. కేక్‌లు కట్ చేసి సంబరాలు చేసుకున్నారు. సేవా కార్యక్రమాలు నిర్వహించారు. నసనకోట ఎంజేపీ బాలికల పాఠశాల విద్యార్థినుల సౌకర్యం కోసం దాతల సహకారంతో రూ.ఒక లక్ష విలువైన టీవీ, గ్యాస్ స్టవ్ లను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో రాప్తాడు ఎమ్మెల్యే పరిటాల సునీత స్వయంగా పాల్గొని విద్యార్థుల సమక్షంలో శ్రీరామ్ జన్మదిన వేడుకలను నిర్వహించారు. ఈ సందర్భంగా పార్టీ నాయకులు మాట్లాడుతూ ధర్మవరం, రాప్తాడు రెండు నియోజకవర్గాల్లో కూటమి గెలుపులో శ్రీరామ్ కీలకపాత్ర వహించారన్నారు. ఆయన నాయకత్వంలో రెండు నియోజకవర్గాల్లో పార్టీని మరింత బలోపేతం చేస్తామన్నారు.

భూ నష్టపరిహార చెక్కులు పంపిణీ

విశాలాంధ్ర-పెనుకొండ: గొందిపల్లి గ్రామ రెవెన్యూ పొలంలో రాష్ట్ర ప్రభుత్వం లాజిస్టిక్ పార్కు ఏర్పాటు కొరకు రైతుల నుండి భూములను సేకరించింది. ఆ భూములకు సంబంధించి ఒక ఎకరానికి రూ. 17.45 లక్షల చొప్పున పరిహారాన్ని అందజేసింది. ఈ పరిహారాన్ని ఆదివారం పెనుకొండ రెవెన్యూ డివిజన్ కార్యాలయం భువన విజయ సమావేశ భవనం నందు రైతులతో సమావేశము ఏర్పాటు చేసి చెక్కులను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా రాష్ట్ర బీసీ చేనేత జౌళీ, శాఖ మంత్రి సవిత పాల్గొన్నారు. ఆమె మాట్లాడుతూ పెనుకొండ ప్రాంతంలో నారా చంద్రబాబునాయుడు కియా కార్ల పరిశ్రమ ఏర్పాటు చేసిన తర్వాత భూములు విపరీతంగా ధరలు పెరిగాయన్నారు. పరిశ్రమలు రావడం వలన యువతకు ఉద్యోగ అవకాశాలు, జీవన ప్రమాణాలు మెరుగుపడతాయ్నరు. రాష్ట్ర ప్రభుత్వం గత రెండేళ్ల కిందటనే భూములు తీసుకొని నష్టపరిహారం ఇవ్వడానికి గత వైఎస్ జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వం రైతుల పట్ల నిర్లక్ష్యం వహించారన్నారు. రెవెన్యూ డివిజనల్ అధికారి వెంకట శివరామరెడ్డి 21 మంది రైతులకు రూ. 10.72 కోట్ల విలువగల చెక్కులను వంపిణీ చేశారు. కార్యక్రమంలో తహశీల్దార్ శ్రీధర్, ఏపీఐసీసీ జెడ్ఎం సోనీ, మాజీ సర్పంచులు పెద్దన్న, సోమశేఖర్, త్రివేంద్ర, శ్రీనివాసులు పాల్గొన్నారు.

స్వచ్ఛతా హీ సేవాలో పాల్గొన్న ఆర్ట్స్ కాలేజ్ విద్యార్థులు

విశాలాంధ్ర-అనంతపురం : స్వచ్ఛతా హీ సేవా కార్యక్రమంలో భాగంగా ప్రభుత్వ కళాశాల (ఏ), ఆర్ట్స్ కాలేజ్, ప్రిన్సిపాల్ దివాకర్ రెడ్డి వారి అధ్యర్యంలో ఆర్టీసీ బస్టాండ్‌లో పరిసరాలను శుభ్రం చేసి ప్రతిజ్ఞ, నినాదాలు చేస్తూ ప్రయాణికులకు అవగాహన చేయడం జరిగినది. ఈ కార్యక్రమంలో ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం అధికారి విష్ణు ప్రియ, ఆర్టీసీ మేనేజర్ రామమూర్తి, ఆన్‌సెట్ అసిస్టెంట్ మేనేజర్ శ్రీనివాసులు పాల్గొన్నారు.

విశాలాంధ్ర అనంతపురం
www.visalaandhra.com
కర్నూలు, సోమవారం 23, సెప్టెంబర్ 2024

రైల్వే కోచ్ వర్క్ షాప్‌ను ఏర్పాటు చేయాలి

విశాలాంధ్ర-గుత్తి/ గుంతకల్: రైల్వే కోచ్ మరమ్మత్తుల వర్క్ షాప్‌ను ఏర్పాటు చేయాలని సీపీఐ గుంతకల్ నియోజకవర్గ బాధ్యుడు భద్రిస్వామి కోరారు. ఆదివారం పట్టణ డీఆర్ ఎం కార్యాలయ ప్రాంగణం లో ఎంపీ అంబికా లక్ష్మీ నారాయణ, స్థానిక ఎమ్మెల్యే గుమ్మనూరు జయరాంలను కలిసి వినతి పత్రం అందజేశారు. ఆయన మాట్లాడుతూ గుంతకల్ డివిజనల్ ఉత్తర, దక్షిణ భారతదేశానికి ముఖద్వారం లాంటిదన్నారు. దక్షిణం మధ్య రైల్వే లోనే గుంతకల్ రైల్వే డివిజన్ పెద్దదని, గుత్తి గుంతకల్ డీజీల్ షెడ్‌లో మందులాదిమంది కార్మికులు విధులు నిర్వహిస్తున్నారు. డివిజనల్ కార్యాలయంలో వందలాది మంది ఉద్యోగులు విధులు నిర్వహిస్తున్నారని, రైల్వే కోచ్ మరమ్మత్తుల వర్క్ షాప్‌ను గుంతకల్లులో ఏర్పాటు చేయాలన్నారు. పట్టణ కార్యదర్శి గోపీనాథ్, సహాయ కార్యదర్శి మహేష్, పట్టణ సహాయ కార్యదర్శి గౌస్, మండల సహాయ కార్యదర్శి రామాంజనేయులు యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

సీపీఐ బలోపేతానికి కృషి చేయండి : జిల్లా కార్యదర్శి

విశాలాంధ్ర-తాడిపత్రి: సీపీఐ బలోపేతానికి కృషి చేయాలని సీపీఐ జిల్లా కార్యదర్శి సి. జాఫర్ సూచించారు. పట్టణంలోని సీపీఐ కార్యాలయం వద్ద ఆదివారం నియోజకవర్గ కార్యదర్శి టి.రంగయ్య అధ్యక్షతన నియోజకవర్గ స్థాయి కమిటీ సమావేశం జరిగింది. ఈ సమావేశానికి ముఖ్యఅతిథులుగా సీపీఐ జిల్లా కార్యదర్శి సి.జాఫర్, నియోజకవర్గ ఇన్చార్జి సి.రాజా రెడ్డిలు హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పేద, మధ్యతరగతి, బడుగు, బలహీన, మైనార్టీ వర్గాల కోసం సీపీఐ నియోజకవర్గ వ్యాప్తంగా అహర్నిశలు పాటుపడిందన్నారు. కేంద్రంలో సీపీఐని బలోపేతం చేసే విధంగా నిర్మాణం జరుగుతుందన్నారు. ఇండ్లు, ఇండ్ల స్థలాలు లేని పేదలు ఎవరైతే ఉన్నారో వారందరికి ఎన్డీఏ ప్రభుత్వం ఎన్నికల ముందు ఇచ్చిన హామీ నెరవేర్చే విధంగా పని చేయాలన్నారు. లేనియెడల పార్టీ ఆధ్వర్యంలో నియోజ కవర్గ వ్యాప్తంగా ఇండ్ల స్థలాలులేని పేదలకు ప్రభుత్వ భూములను పంపిణీ చేస్తామన్నారు. సీపీఐ మండల కార్యదర్శి నాగ రంగయ్య, వ్యవసాయ కార్మిక సంఘం నియోజకవర్గ కార్యదర్శి వీటి రామాంజనేయులు, రైతు సంఘం నాయకులు నారాయణరెడ్డి, పెద్ద పప్పూరు మండల కార్యదర్శి చింతా పురుషోత్తం, పెద్దవడుగూరు మండల సహాయ కార్యదర్శి హుస్సేన్ పీరా, నాయకులు ప్రకాష్, బాలనాయుడు, ఓబులేసు, యాడికి మండల నాయకులు నారాయణరెడ్డి, రామ లచ్చుమ్మ, ఓబులేసు పాల్గొన్నారు.

మధ్యాహ్న భోజన పథకాన్ని అమలు చేయాలి : ఏఐఎస్ఎఫ్

విశాలాంధ్ర-గుత్తి / గుంతకల్: ప్రభుత్వ జూనియర్ కళాశాలలో మధ్యాహ్న భోజన పథకాన్ని అమలుపరిచి విద్యార్థులకు నాణ్యమైన భోజనాన్ని ప్రవేశ పెట్టాలని ఏఐఎస్ఎఫ్ నియోజకవర్గ అధ్యక్ష కార్యదర్శులు వి.వినోద్ కుమార్ కోరారు. ఆదివారం పాత గుంతకల్ బీరప్ప గుడి కూడలి వద్ద ఎంపీ అంబికా లక్ష్మీనారాయణ, గుంతకల్ ఎమ్మెల్యే గుమ్మనూరు జయరాంలకు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా నంతరం ఏఐఎస్ఎఫ్ నియోజకవర్గ అధ్యక్ష, కార్యదర్శులు వి.వినోద్ కుమార్, ఆర్ వెంకట్ నాయక్, కోశాధికారి అఖిల్ మాట్లాడుతూ రాష్ట్ర వ్యాప్తంగా 2019 నుంచి 2024 సంవత్సరం వరకు కొత్త ప్రభుత్వం రాగానే మధ్యాహ్నం భోజన పథకాన్ని ఎత్తివేశారన్నారు. గత ప్రభుత్వం పెండింగ్లో ఉన్న మెస్ బిల్లుల్లో కాస్మోటిక్ విడుదల చేయలేదన్నారు. పాతబడిన వసతి గృహాలకు మరమ్మత్తులను చేయాలన్నారు. జీవో నెంబర్ 77ను రద్దు చేయాలని డిమాండ్ చేశారు. పదేళ్ల నుంచి గుంతకల్ పట్టణంలో డిగ్రీ, ఇంటర్మీడియట్ విద్యార్థులకు వసతి గృహాలు ఏర్పాటు చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో పట్టణ ఉపాధ్యక్షుడు మధు, పట్టణ కార్యవర్గ సభ్యుడు రాజేష్ పాల్గొన్నారు.

25న నియోజకవర్గ సభ్యుల సమావేశం

విశాలాంధ్ర- శింగనమల: 25న సీపీఐ నియోజకవర్గ సభ్యుల సమావేశం నిర్వహిస్తున్నట్లు నియోజకవర్గ కార్యదర్శి నారాయణస్వామి తెలిపారు. నియోజకవర్గం బుక్కరాయసముద్రం మండల కేంద్రంలోని వాల్మీకి కళ్యాణ మండపంలో ఈ నెల 25న 10:30 గంటలకు సీపీఐ శింగనమల నియోజావర్గ సభ్యుల సమావేశం నిర్వహిస్తున్నామని, ఈ సమావేశానికి ముఖ్య అతిథులుగా సీపీఐ జిల్లా కార్యద్శి జాఫర్, జిల్లా సహాయ కార్యదర్శులు పాళ్యం నారాయణ స్వామి, చిరు తల మల్లికార్జునలు హాజరవుతున్నారన్నారు. నియోజకవర్గంలోని సీపీఐ సభ్యులు, నాయకులు పాల్గొని విజయవంతం చేయాలని కోరారు.

తహశీల్దార్ కార్యాలయంలో బదిలీలు

విశాలాంధ్ర-శింగనమల: తహశీల్దార్ కార్యాలయంలో విధులు నిర్వహి స్తున్న పలువురు ఉద్యోగులు సాధారణ బదిలీలలో భాగంగా వేరువేరు ప్రాంతాలకు బదిలీ అయ్యారు. డిప్యూటీ తహశీల్దార్‌గా విధులు నిర్వహిస్తున్న ప్రకాష్ రావు అనంతపురం అర్బన్‌కు బదిలీ అయ్యారు. ఆయన స్థానానికి తాడిపత్రి తహశీఈల్దార్ కార్యాలయంలో డిప్యూటీ తహసీల్దార్‌గా విధులు నిర్వహిస్తున్న ఎం.అంజనేయ ప్రసాద్ వచ్చారు. శింగనమల ఎన్నికల డిప్యూటీ తహశీల్దార్‌గా విధులు నిర్వహిస్తున్న బి.రామకృష్ణ జిల్లా సివిల్ సప్లై కార్యాలయానికి బదిలీపై వెళ్లారు. ఆయన స్థానంలో రాయదుర్గంలో విధులు నిర్వహిస్తున్న బి.హబీబా భానుబీ వచ్చారు. శింగనమల ఆర్ఐగా విధులు నిర్వహిస్తున్న హనుమాన్ ప్రసాద్ బదిలీపై బెలుగుప్పకు బదిలీపై వెళ్లారు.

రాకపోకలకు ఆటంకం లేకుండా మరమ్మత్తులు



విశాలాంధ్ర-రాప్తాడు: మండల కేంద్రం నుంచి అనంతపురం నగరానికి నగరం నుంచి రాప్తాడుకు ప్రయాణికుల రాకపోకలకు ఇబ్బందులు లేకుండా పండమేరు వంక వద్ద తాత్కాలిక మరమ్మత్తులు చేశామని పంచాయతీరాజ్ జేఈ ఓబుల దాస్ తెలిపారు. ఆదివారం పండమేరు వంకలో నీరు పారే స్థలం వద్ద రాకపోకలకు ఇబ్బందులు లేకుండా టీడీపీ మండల కన్వీనర్ పంపు కొండప్ప, సర్పంచ్ సాకే తిరుపాలుతో కలిసి వంకలో నుంచి నీరు వెళ్లేందుకు సిమెంటు పైపులను అమర్చారు. పూర్తిస్థాయిలో రాకపోకలు సాగించేలా పూర్తిస్థాయి చర్యలు చేపడతామని జేఈ తెలిపారు.

విద్యుత్ కోతలతో తల్లడిల్లుతున్న రైతులు

విశాలాంధ్ర-శింగనమల: మండల వ్యాప్తంగా నాణ్యమైన విద్యుత్ కరువైందని రైతులు వాపోతున్నారు. విద్యుత్ ఎప్పుడు ఉంటుందో, ఎప్పుడు పోతుందో అర్థం కాక అయోమయ పరిస్థితుల్లో తలలు పట్టుకుంటున్నారు. వర్షాకాలంలో వేసవిని తలపిస్తూ కరెంటు కోతలు విధిస్తున్నారన్నారు. విద్యుత్ అధికారులకు, ఫోన్ చేస్తే కనీసం సమాధానం కూడా ఇవ్వలేని పరిస్థితుల్లో విద్యుత్ అధికారుల నిర్లక్ష్యంగావ్యవహరిస్తున్నారని రైతులు మండిపడుతున్నారు. కరెంట్ పోతే ఎవరిని అడగాలో అర్థం కాని పరిస్థితుల్లో కొట్టుమిట్టాడుతున్నామని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. కరెంటు లేకున్నా బిల్లులు మాత్రం వేలల్లో వస్తున్నాయన్నారు. కరెంట్ కోతలతో తాగునీటి కష్టాలు అధికమయ్యాయని, కొళాయిల్లో నీల్లు రాక తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నామని, ఇప్పటికైనా విద్యుత్ అధికారులు స్పందించి సక్రమంగా విద్యుత్ అందించాలని ప్రజలు, రైతులు కోరుతున్నారు.

పథకాల అమలుకు ప్రథమ ప్రాధాన్యం

విశాలాంధ్ర-రాప్తాడు: అభివృద్ధి, సంక్షేమ పథకాల అమలుకు ప్రభుత్వం ప్రథమ ప్రాధాన్యం ఇస్తోందని నియోజకవర్గం ప్రత్యేక అధికారి మురలీకృష్ణ తెలిపారు. మండలంలోని బొమ్మపర్తి గ్రామంలో ఇది మంచి ప్రభుత్వం కార్యక్రమాన్ని ఎంపీడీఓ సాల్మన్ ఆధ్వర్యంలో నిర్వహించారు. అధికారం చేపట్టిన వంద రోజుల్లో చేసిన అభివృద్ధి కార్యక్రమాలను ప్రజలకు వివరిస్తూ కరపత్రాలను ఇంటింటా పంపిణీ చేశారు. కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి రామచంద్రారెడ్డి, టిడిపి మండల కన్వీనర్ పంపుకొండప్ప, నాయకులు విశ్వనాథరెడ్డి, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

హెచ్ఎల్సీకు ఆధునికీకరణ చేపట్టండి

విశాలాంధ్ర- బెలుగుప్ప: హంద్రీనీవా సుజల స్రవంతి, హెచ్ఎల్సీ కాలువల ఆధునికరణ చేసి చివరి ఆయకట్టుకు సాగునీరు తాగునీరు అందించాలని రాష్ట్ర మంత్రులు నిమ్మల రామానాయుడు, పయ్యావుల కేశవులకు సీపీఐ ప్రతినిధి బృందం వినతిపత్రం అందించింది. ఆదివారం మండలంలోని జీడిపల్లి రిజర్వాయర్ పరిశీలనకు వచ్చిన మంత్రులకు సీపీఐ ప్రతినిధి బృందం పలు సమస్యలపై వివరించారు. తుంగభద్ర జలాశయం నుండి మనకు రావాల్సిన నికర జలాలు 32 టీఎంసీలు వాడుకునే విధంగా వరదలు వచ్చినప్పుడు వరద నీటిని అదనంగా వాడుకునే వీలుగా కాలువల అధునికరణ చేయాలని డిస్ట్రిబ్యూటరీ పనులు వెంటనే చేపట్టాలన్నారు. భైరవాణి తిప్ప ప్రాజెక్టు, పీఏబీఆర్ ప్రాజెక్టు, పేరూరు ప్రాజెక్టు సాగునీరు సకాలంలో అందించాలని పీఏబీఆర్ కుడికాలువకు సాగునీరు వదలాలని తద్వారా పీఏబీఆర్ ఆయు కట్టు కింద 15000 ఎకరాలు, భైరవాణి తిప్ప కుడి కాలువ ఆయుకట్టు కింద 4500 ఎకరాలు ఎడమ కాలువ ఆయు కట్టు కింద 8000 ఎకరాలు పేరూరు డ్యామ్ ఐకట్టు కింద 5000 ఎకరాలు సాగు భూమికి నీరు ఇవ్వాలని సీపీఐ ప్రతినిధి బృందం కోరింది. తుంగభద్ర జలాశయంలో పుష్కలంగా నీరు ఉన్నప్పటికీ రావాల్సిన 32 టీఎంసీల సాగునీరున్నా వాడుకోలేక పోతున్నామన్నారు. 20 టీఎంసీలకు మించి ఏనాడు వాడుకోలేదని, ఇది పాలకుల నిర్లక్ష్యమేనన్నారు. ంధ్ర సరిహద్దు అయిన బొమ్మనహాల్ సరిహద్దు ప్రాంతం 105 కిలోమీటర్ల నుండి పీఏబీఆర్, మిడ్ పెన్నార్ ప్రాజెక్టుల వరకు కాలువ అధునీకరణ పనులు చేయాల్సి ఉందన్నారు. ఇప్పటికైనా మంత్రి స్పందించి కాలువల ఆధునీకరణ పనులు చేపట్టి మనకు రావలసిన వాటా నీటిని వాడుకునేందుకు ప్రయత్ని ంచాలన్నారు. ఈ కార్యక్రమంలో సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యులు ఉరవకొండ తాలూకా కార్యదర్శి కామ్రేడ్ జె.మల్లికార్జున, జిల్లా కౌలు రైతు సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి, ఆత్మకూరు సీపీఐ మండల కార్యదర్శి సనప నీళ్లపాల రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

శభాష్ రైతన్న... 12 గంటల్లో 17 ఎకరాల్లో గుంటుక..

విశాలాంధ్ర-బొమ్మనహాళ్: మండలంలోని గోవిందవాడ గ్రామానికి చెందిన రైతు కోతి హనుమంతు అరుదైన రికార్డు సృష్టించాడు. కేవలం 12 గంటల్లో 17.20 ఎకరాల్లో బాడుగ గుంటకతో పొలాన్ని దున్ని, అందరిచేత శభాష్ అనిపించుకున్నారు. గ్రామస్థులు తెలిపిన వివరాల మేరకు ఆదివారం మండలంలోని గోవిందవాడ గ్రామానికి చెందిన గురురాజుకు చెందిన 10 ఎకరాల్లో దివాకర్ చెందిన 7.20 ఎకరాల్లో మిరపపంట చేనులో వేకువజామున 4 గంటల నుండి తన ఎద్దులతో మొదలు పెట్టిన గుంటక సాయంత్రం 4 గంటలకు పూర్తి చేశాడు. దీంతో టీడీపీ నాయకులు సోమనాథ్ గౌడ్, బండి లోకేష్, నటరాజ్, రాతింటి వన్నూరుస్వామి ఎద్దుల యాజమాని కోతి హనుమంతును అభినందిస్తూ సన్మానించారు. సాధారణంగా 17.20 ఎకరాల్లో గుంటకతో దున్నాలంటే మూడు, నాలుగు రోజులు సమయం పడుతుందని గ్రామస్థులు తెలిపారు. 12 గంటల్లో 17.20 ఎకరాల్లో గుంటక తోలడం ఆశామాషి కాదని గ్రామస్థులు అన్నారు.

మున్సిపల్ కార్మికుల సమస్యలు పరిష్కరించాలి

విశాలాంధ్ర-అనంతపురం: నగరపాలక సంస్థలో దీర్ఘకాలికంగా పరిష్కారానికి నోచుకోని మున్సిపల్ కార్మికుల సమస్యలు పరిష్కరించాలని ఏపీ మున్సిపల్ వర్కర్స్ యూనియన్ జిల్లా ప్రధాన కార్యదర్శి రాజేష్ గౌడ్ డిమాండ్ చేశారు. అనంతపురం నగరపాలక సంస్థ కమిషనర్‌గా నూతన బాధ్యతలు తీసుకున్న నాగరా ని ఏపీ మున్సిపల్ వర్కర్స్ యూనియన్ కలిసి సమస్యలతో కూడిన వినతిపత్రాన్ని సమర్పించింది. ఈ సందర్భంగా రాజేష్ గౌడ్ మాట్లాడుతూ నగరపాలక సంస్థ పరిధిలో పనిచేస్తున్న కార్మికులకు అవసరానికి తగ్గట్టుగా పనిముట్లు ఇవ్వాలన్నారు. మృతి చెందిన కార్మికుల స్థానంలో వారి కుటుంబ సభ్యులను విధుల్లోకి తీసుకొని, వారికి రావాల్సిన ఈపీఎఫ్, ఈఎస్ఐ బెనిఫిట్స్ వెంటనే ఇవ్వాలన్నారు. ఏఐటీయూసీ నగర ప్రధాన కార్యదర్శి కృష్ణుడు,ఏపీ మున్సిపల్ వర్కర్స్ యూనియన్ జిల్లా అధ్యక్షులు చిరంజీవి, నాయకులు శివకృష్ణ, రఫీ, ఎర్రప్ప, శంకర్, అసేన్, నాగభూషణ, వెంకటరాముడు, శివ తదితరులు పాల్గొన్నారు.

బీటీపీని పూర్తి చేసి రైతులకు న్యాయం చేయండి



విశాలాంధ్ర-కళ్యాణదుర్గం టౌన్: అత్యంత వెనుకబడిన అనంతపురం జిల్లా, కరువుతో అనేక ఇబ్బందులు పడుతున్న కళ్యాణదుర్గం నియోజకవర్గానికి జీవనాడి అయిన బీటీపీ ప్రాజెక్టును పూర్తి చేసి న్యాయం చేయాలని ఎమ్మెల్యే అమిలినేని సురేంద్ర బాబు అన్నారు. ఆదివారం నీటిపారుదల శాఖ మంత్రి రామానాయుడు జీడిపల్లి రిజర్వాయర్‌ను సందర్శించారు. ఎమ్మెల్యే సురేంద్రబాబు పెద్ద ఎత్తున నాయకులతో కలిసి వినతి పత్రం అందజేసి అత్యంత వెనుకబడిన సాగు తాగు నీరు లేక ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారన్నారు. భైరవంతప్ప ప్రాజెక్టుకు కృష్ణ జలాలు, ద్వారా కుందుర్పి బ్రాంచ్ కెనాల్‌కు నీళ్లు ఇచ్చి ఈ ప్రాంతాన్ని ఆదుకోవాలన్నారు. గతంలో నారా లోకేష్ భైరవానితిప్ప ప్రాజెక్టును పూర్తి చేస్తామని ఈ నియోజకవర్గ ప్రజలకు హామీ ఇచ్చారని, రాష్ట్రానికి పోలవరం ఎలాగో కళ్యాణదుర్గం, రాయదుర్గంప్రాంతానికి బీటీపీ జీవనాడి లాంటిదని, నిరుపేద రైతులకు ఈ ప్రాజెక్టును ఎంతో ఉపయోగపడుతుందన్నారు. దీన్ని దృష్టిలో ఉంచుకొని న్యాయం చేయాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో రాయదుర్గం ఎమ్మెల్యే కాల్వ శ్రీనివాసులు, టీడీపీ సీనియర్ నాయకులు మోరేపల్లి మల్లికార్జున, మాజీ మున్సిపల్ చైర్మన్ వైపీ రమేష్, ఆర్డీ శివశంకర్, మాజీ మండల ఉపాధ్యక్షులు గోళ్ళ వెంకటేశలు, మాజీ మండల కన్వీనర్ గురు ప్రసాద్, వీరితో పాటు వందలాదిమంది నాయకులు కార్యకర్తలు రైతులు పాల్గొన్నారు.

సాహితీ యుగ కర్త గురజాడ

విశాలాంధ్ర బ్యూరో-అనంతపురం: తెలుగు సాహిత్యాన్ని సుసంపన్నం చేసిన సాహితీ యుగకర్త గురజాడ వెంకట అప్పారావు. సమాజం చేత తాను ప్రభావితులై తన రచనల ద్వారా సమాజాన్ని చైతన్యపరిచిన గొప్ప ప్రతిభాశీలి గురజాడ అప్పారావు. సాంఘిక దురాచారాల గాఢాంధకారంలో నిద్రపోతున్న యావత్ జాతిని మేలుకొని సంస్కర్త గురజాడ అప్పారావు అని వక్తలు కొనియాడారు. గురజాడ అప్పారావు 162 వ జయంతి సందర్భంగా స్థానిక విశాలాంధ్రలో మహాకవి గుర్రం జాషువా సాహిత్య పీఠం, తెలుగు వెలుగు సాహితీ సేవా సంస్థ ఆధ్వర్యంలో గురజాడ వెంకట అప్పారావు చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా శ్రీకృష్ణదేవరాయ విశ్వవిద్యాలయం తెలుగు శాఖలో అకడమిక్ కన్సల్టెంట్ డాక్టర్ నానీల నాగేంద్ర ప్రసంగిస్తూ, కన్యాశుల్కం నాటకం, దిద్దుబాటు, సంస్కర్త హృదయం, మీ పేరేమిటి లాంటి అనేక రచనల ద్వారా సమాజాన్ని జాగృత పరచిన మహాకవి గురజాడ అప్పారావు అని కొనియాడారు. తెలుగు వెలుగు వ్యవస్థాపక అధ్యక్షులు టివి రెడ్డి ప్రసంగిస్తూ ముత్యాలసరములు అనే కొత్త చందస్సును తెలుగు సాహిత్యానికి అందించిన గురజాడ మహోన్నత వ్యక్తిగా అభివర్ణించారు. కార్యక్రమంలో విశాలాంధ్ర బుక్ హౌస్ సిబ్బంది పాటిల్ హరీష్, చెట్ల ప్రవీణ్, సిఎన్ శ్రీనివాసులు, విజయ భాస్కర్ రెడ్డి, హనుమంతు, సాయి తదితరులు హాజరై గురజాడ అప్పారావు సాహిత్యాన్ని కొనియాడారు.

హంద్రీనీవా కాలువ వెడల్పుకు శ్రీకారం

విశాలాంధ్ర-బెలుగుప్ప: రాయలసీమ నాలుగు ఉమ్మడి జిల్లాలకు కృష్ణా జలాలు తరలించడానికి హంద్రీనీవా సుజల స్రవంతి కాలువను వెడల్పు చేసి తీరుతామని రాష్ట్ర నీటిపారుదల శాఖ మంత్రి నిమ్మల రామానాయుడు, ఆర్థిక శాఖ మంత్రి పయ్యావుల కేశవ్ వెల్లడించారు. ఆదివారం జిల్లా బెలుగుప్ప మండలం జీడిపల్లి రిజర్వాయర్ పరిశీలించిన మంత్రులు గత ప్రభుత్వం హంద్రీనీవా సుజల స్రవంతి పథకంపై వివక్ష చూపిందని ఆరోపించారు. 2014, 2019 మధ్య టీడీపీ ప్రభుత్వ హయాంలో నాటి ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు రూ.4 వేల కోట్ల హంద్రీనీవా కాలువ వెడల్పు నిర్మాణానికి వెచ్చిస్తే ఆ పనులు కొనసాగించకుండా కాలయాపన చేశారని మండిపడ్డారు. గంప మట్టి కూడా ఎత్తివేయకుండా పథకాన్ని నిర్వీర్యం చేశారని, ఫలితంగా రైతులకు సాగు, తాగునీరు అందకుండా పోయిందని ఆవేదన చెందారు. రానున్న ఏడాది కాలంలో హంద్రీనీవా కాలువను కర్నూలు జిల్లా మల్యాల నుండి చిత్తూరు జిల్లా కుప్పం వరకు వెడల్పు చేస్తామని, రెండు మూడు నెలల్లోనే 60 టీఎంసీల నీటిని తోడుకునేలా ప్రణాళిక రూపొందించుకుంటామన్నారు. కళ్యాణదుర్గం నియోజకవర్గంలో 114 చెరువులకు సాగునీరు అందించి తమ హామీ నిలబెట్టుకుంటామని వెల్లడించారు. కళ్యాణదుర్గం రాయదుర్గం ఎమ్మెల్యేలు సురేంద్రబాబు, కాలవ శ్రీనివాసులు, ఇరిగేషన్ అధికారులు, ప్రజాప్రతినిధులు కార్యక్రమంలో పాల్గొన్నారు.

నగరీకరణ, ఆధునిక అంశాలపై అనంత మేయర్‌కు ఆహ్వానం

విశాలాంధ్ర బ్యూరో-అనంతపురం: నేడు ఢిల్లీలో అర్బన్ అప్డేట్ కాన్క్లేవ్ నగరాల్లో ఇప్పటి వరకు జరిగిన అభివృద్ధి రాబోవు రోజుల్లో చేపట్టబోతున్న ఆధునికీకరణ అంశాలపై నిర్వహించే కాన్క్లేవ్‌లో పాల్గొనేం దుకు అనంతపురం నగర మేయర్ మహమ్మద్ వసీంకు ఆహ్వానం అందింది. ఆల్ ఇండియా ఇన్సి ట్యూట్ ఆఫ్ లోకల్ సెల్ఫ్ గవర్నమెంట్ ఆధ్వర్యంలో సెప్టెంబర్ 23న ఢిల్లీలోని ఇండియా హాబిటేట్ సెంటర్లో సమావేశం నిర్వహి స్తున్నారు. నగరాలు, పట్టణాల్లో గత పదేళ్లలో సాధించినటువంటి అభివృద్ధి ఫలాలను పదేళ్ల గొప్పతనాన్ని ఇందులో వివరించడానికి అవకాశం లభించిందన్నారు.

రాబోవు కాలంలో చేపట్టే అంశాలపై అవగాహన- అనంతపురం మేయర్: అనంతపురం నగరంలో జరిగిన అభివృద్ధి, నగరానికి అవసరమైన సౌకర్యాలను రాబోవు రోజుల్లో చేపట్టే అంశాలపై స్పష్టమైన ప్రణాళిక సిద్ధం చేసుకోవడానికి ఇలాంటి సదస్సులు ఉపయోగపడతాయని అనంతపురం నగర మేయర్ మహమ్మద్ వసీం తెలిపారు. ఢిల్లీలో జరుగుతున్నటువంటి సదస్సుకు పాల్గొనడానికి అవకాశం రావడం, నగర ప్రజలకు దక్కిన అవకాశంగా భావిస్తున్నానన్నారు.

గ్రామంలో ప్రశాంతంగా ఉండాలి

విశాలాంధ్ర- డి.హీరేహాల్: మండలం మండలంలోని కల్యం గ్రామంలోని ఆదివారం మండలాల సిబ్బందితో సమావేశం ఏర్పాటు చేశారు. సీఐ వెంకటరమణ గ్రామములో సర్కిల్ సిబ్బంది అందరితో కలసి కార్డన్ అండ్ సర్చ్ చేసి పాత కేసులలో నేరస్తులు, అక్రమ మద్యం అమ్మిన నేరస్తులు, అనుమానితులు ఇల్లు, పరిసర ప్రాంతాలు, వాహనాలు తనిఖీ చేశారు. ఈ మధ్య గ్రామములో రెండు వర్గాలుగా ప్రజలు విడిపోయి గొడవ పడి కొట్టుకోవడంతో జైలుకు వెళ్లారు. గ్రామంలో శాంతియుతంగా వుండాలని, ఏదైనా సమస్య వస్తే చట్ట ప్రకారం పరిష్కరించుకోవాలన్నారు. రాయదుర్గం రూరల్ సర్కిల్ ఎస్సైలు, కనేకల్, బొమ్మనహాల్, ఎస్ఐ నబీ రసూల్, గుమ్మగట్ట, డి.హీరేహాల్ ఎస్సై గురు ప్రసాద్ రెడ్డి పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

::// సంక్షిప్త సమాచారము //::

ధైర్యంగా ఉండాలి.. అండగా ఉంటా..

విశాలాంధ్ర-అనంతపురం: గత రాత్రి జరిగిన రోడ్డు ప్రమాదంలో మృతిచెందిన యువకుల కుటుంబాలకు అనంతపురం అర్బన్ ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ అండగా నిలిచారు. బుక్కరాయ సముద్రం మండలం దయ్యాల కుంటపల్లి సమీపంలో లారీని ఇన్నోవా వాహనం ఢీకొన్న సంఘటనలో నలుగురు యువకులు అక్కడక్కడే మృతి చెందారు. మృతులంతా అనంతపురం నగరంలోని నారాయణపురం పంచాయితీకి చెందిన వారు. విషయం తెలుసుకున్న వెంటనే అర్బన్ ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ ప్రభుత్వాసుపత్రికి వెళ్లి మృతదేహాలను పరిశీలించారు. కన్నీరు మున్నీరుగా వినిపిస్తున్న కుటుంబ సభ్యులను ఓదార్చారు. అధైర్యపడవద్దని, అండగా ఉంటామని భరోసా ఇచ్చారు. మృతుల కుటుంబాలకు ప్రభుత్వం తరఫున అందాల్సిన సాయాన్ని అందిస్తామని స్పష్టం చేశారు. వారి కుటుంబాలకు ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ తన ప్రగాఢ సానుభూతి తెలిపారు.

రెండో రోజు కొనసాగిన డాక్టర్ల నిరసన దీక్ష

విశాలాంధ్ర-అనంతపురం: ప్రభుత్వం విడుదల చేసిన జీవో నెం.85కి వ్యతిరేకంగా జిల్లాలో 55 ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో పని చేస్తున్న ప్రభుత్వ వైద్యులు గత ఆరు రోజులుగా తమ విధులను బహిష్కరించి డిమాండ్ చేస్తున్నారు. ఈ ధర్నాలో జిల్లాలోని 55 ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లో పని చేస్తున్న 110 మంది ప్రభుత్వ వైద్యులు పాల్గొని జీవో నెంబర్ 85 రద్దు చేయాలన్నారు. ఈ నిరసన కార్యక్రమానికి వైద్య శాఖ వివిధ సంఘాలు మద్దతు తెలిపారు.

నాస్కామ్‌తో మిట్స్ ఒప్పందం

విశాలాంధ్ర - జేఎన్టీయూఏ: మదనపల్లెలోని మదనపల్లె ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ, సైన్స్, నేషనల్ అసోసియేషన్ ఆఫ్ సాఫ్ట్‌వేర్ అండ్ సర్వీస్ కంపెనీస్‌తో అవగాహన ఒప్పందం కుదుర్చుకున్నట్లు కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ సి.యువరాజ్ అన్నారు. ఈ సహకారం కళాశాల విద్యార్థులు, అధ్యాపకులు ప్రత్యేక శిక్షణా కార్యక్రమాలతో నైపుణ్యాన్ని పెంచడం లక్ష్యంగా ఈ ఒప్పందం కుదుర్చుకున్నట్లు ఆయన తెలిపారు. నిరంతర, స్వీయ-వేగవంతమైన అభ్యాసాన్ని ప్రోత్సహించడానికి, కొత్త, పరిశ్రమ-సంబంధిత నైపుణ్యాలను పొందేందుకు వీలుగా ఈఎంవోయూ రూపొందించబడిందన్నారు.

మంత్రికి స్వాగతం పలికిన నాయకులు

విశాలాంధ్ర-యాడికి: కాసేపల్లి టోల్ ప్లాజా వద్ద ఆదివారం కూటమి ప్రభుత్వం ఏర్పడిన తర్వాత అనంతపురం జిల్లాకు విచ్చేసిన భారీ నీటిపారుదల శాఖ మంత్రి డాక్టర్ నిమ్మల రామానాయుడుకు యాడికి మండల టీడీపీ నాయకులు కలిసి ఆదివారం ఘన స్వాగతం పలికారు. యాడికి మాజీ ఎంపీపీ వేలూరు రంగయ్య, టీడీపీ జిల్లా తెలుగు యువత నాయకులు పరిమి చరణ్ కుమార్, మండల కన్వీనర్ రుద్రమ నాయుడు, తెలుగు యువత నాయకులు తాంద్ర విక్రమ్ మంత్రితో కలిసి సాగునీటి సమస్యపై మాట్లాడారు.

గుత్తి: జిల్లా పర్యటనకు విచ్చేసిన జల వనరుల శాఖ మంత్రి నిమ్మల రామానాయుడుకు టీడీపీ జిల్లా అధ్యక్షులు వెంకట శివుడు యాదవ్ పుష్పగుచ్ఛం ఇచ్చి ఘన స్వాగతం పలికారు. గుత్తి మండలం కొత్తపేట గ్రామం వద్ద కలిశారు. ఈ కార్యక్రమంలో టీడీపీ సీనియర్ నాయకులు రంగారెడ్డి, తెలుగు యువత సుధాకర్ నాయుడు, మోడల్ స్కూల్ చైర్మన్ పవన్ కుమార్, కదిరప్ప, ధర్మరాజు ఆచారి, శేఖర్, టీఎన్ఎస్ఎఫ్ బాల రమేష్, నరసింహ తదితరులు పాల్గొన్నారు.

జ్యూస్ ఫ్యాక్టరీ ఏర్పాటు చేయాలి

విశాలాంధ్ర-శింగనమల: నియోజకవర్గంలో జ్యూస్ ఫ్యాక్టరీ ఏర్పాటు చేయాలని బీజేపీ నియోజకవర్గం కోకన్వీనర్ కుందూ శ్రీనివాసుల రెడ్డి కోరారు. ఆదివారం ఎమ్మెల్యే బండారు శ్రావణిశ్రీకి నార్పల మండలం చామలూరు గ్రామంలో ఇది మంచి ప్రభుత్వం కార్యక్రమంలో నియోజకవర్గం అభివృద్ధిపై వినతి పత్రం అందించారు. అనంతరం కుందు శ్రీనివాసరెడ్డి మాట్లాడుతూ శింగనమల నియోజకవర్గంలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల సహకారంతో జూస్ ఫ్యాక్టరీని నెలకొల్పితే రైతులకు బాగా ఉపయోగపడుతుందని, రైతులు పండించే బత్తాయి, దానిమ్మ, అరటి, జామ,ేంగి, సపోటా, వివిధ రకాల పండ్లను ఆ ఫ్యాక్టరీ కొనే విధంగా చేస్తే రైతులకు బాగా ఉపయోగపడుతుందన్నారు. నార్పల మండల అధ్యక్షులు కమ్మరి కాశీ విశ్వనాథ్, మండల ఉపాధ్యక్షుడు రామిరెడ్డి, నరసింహారెడ్డి, ఎస్సీ మోర్చా మండల అధ్యక్షుడు జంగం అయ్యప్ప, ప్రధాన కార్యదర్శి అంకాలు పాల్గొన్నారు.

విస్తృతంగా కార్డెన్ సెర్చ్ తనిఖీలు

విశాలాంధ్ర-అనంతపురం: జిల్లా ఎస్పీ పి.జగదీశ్ ఆదేశాల మేరకు జిల్లా వ్యాప్తంగా ఆదివారం తెల్లవారుజాము నుండి పోలీసుల ముమ్మర తనిఖీలు చేపట్టారు. అక్రమ మద్యం అమ్మే నివాసాలను, అనుమానస్పద వ్యక్తుల ఇళ్లల్లో తనిఖీలు నిర్వహించారు. గ్రామాల్లోని ప్రజలతో పోలీసులు మమేకమయ్యారు. గొడవలు, అల్లర్లు జోలికి వెళ్లొద్దని, జీవితాలు నాశనం చేసుకోవద్దని పోలీసులు సూచించారు. ఎలాంటి అల్లర్లు, గొడవలు జోలికి వెళ్లకుండా ప్రశాంతంగా జీవించాలని ప్రజానీకానికి పోలీసులు అవగాహన కల్పించారు. గ్రామాల్లో సమశ్యాత్మకమైన వ్యక్తుల పట్ల పోలీసుల నిఘా కొనసాగుతుందని హెచ్చరించారు.

సంక్షేమ అభివృద్ధే మా ఆశయం

విశాలాంధ్ర-శెట్టూరు: ప్రజల ఆకాంక్షలను నెరవేరుస్తూ రాష్ట్ర ప్రజలకు మంచి చేయడమే కూటమి ప్రభుత్వ ఉద్దేశమని ఇంచార్జ్ ఎంపీడీవో రఘు రామారావు అన్నారు. ఆదివారం మండల కేంద్రంలో గ్రామ సచివాలయం ఇది మంచి ప్రభుత్వం కార్యక్రమం నిర్వహించారు. మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ఆదేశాల మేరకు అన్ని గ్రామ పంచాయతీలో ఇది మంచి ప్రభుత్వం కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ కన్వీనర్ టీఆర్ తిప్పేస్వామి, సర్పంచ్ కుమార్, మాజీ జెడ్పీటీసీ గురు ప్రసాద్, పంచాయతీ కార్యదర్శి వ్యాసరావు, గ్రామ సచివాల సిబ్బంది మనోహర్ బేబీ, అన్ని ప్రభుత్వ శాఖ అధికారులు టీడీపీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

మరిన్ని వార్తలు E-PAPERలో

నిఘా నిద్ర పోతోంది., దర్జాగా కల్తీ

- పిల్లలు తాగే పాలు కల్తీ.. పెద్దలు తినే ఆహారం కల్తీ!
- పాపాల బైరవులకు శిక్షలేవి?
- చోద్యం చూస్తున్న ఆహార కల్తీ నిరోధక శాఖ?

విశాలాంధ్ర-కదిరి: కల్తీలకు కాదేది అనర్హం అన్నట్లు తిండి గింజలు మొదలుకొని, తిను బండారాల వరకు అంతా కల్తీ మయం. ఎక్కడ చూసినా కల్తీ.. కల్తీ.. కల్తీ అన్న మాటే వినిపిస్తోంది. నియోజకవర్గం వ్యాప్తంగా పల్లెటూరు నుండి పట్నం వరకు విస్తరించి పోయింది. అందుకు తగ్గట్టుగా ప్రజాజీవనం పెరిగిపోయింది. కష్టజీవి నుంచి కరోడ్‌పతుల వరకు పట్టణంలో జీవనం సాగిస్తున్నారు. పని విషయంలో ఎవరికి వారు యంత్రాలతో పోటీ పడుతున్నారు. పిల్లలు తాగే పాల నుండి పెద్దలు తినే ఆహారం వరకు కల్తీ. ప్రజలు తిండి విషయంలో అలసత్వం, అజాగ్రత్త పాటిస్తున్నారు. ఇంటిలో తయారు చేసిన ఆహారాన్ని తినడం ఎప్పుడో మానేశారు. వీధి వీధికి, గల్లీ గల్లీకి హెూటళ్ళు,రెస్టారెంట్లు, ఫాస్ట్ ఫుడ్ సెంటర్లు పుట్ట గొడుగుల్లా వెలిశాయి. ఇంటికి వెళ్లే సమయం లేక పిల్లల నుండి పెద్దల వరకు ఆకలి తీర్చుకునేందుకు ఏదో ఒక పదార్థాన్ని ఆరగించే పరిస్థితి ఉంది. కూలి పని చేసే వారి నుంచి, కోటీశ్వరుల వరకు ఎవరి స్థాయికి తగ్గట్టుగా వారు హెూటల్ పదార్థాలను తినేస్తున్నారు. ఎక్కడపడితే అక్కడ, ఏది కనిపిస్తే ఆ తిండి తింటూ అనారోగ్యాన్ని కొని తెచ్చుకుంటున్నారు. రుచికరమైన పదార్థాల తయారీ కోసం విషపూరితమైన రసాయనాలతో వంటకాలు తయారచేస్తూ మిగిలిన వాటిని శీతల కేంద్రాలలో కాలం చెల్లిన ఆహారాన్ని భద్రపరిచి తిరిగి ఆదే పదార్థాలను ప్రజలకు వేడి చేసి అంటగడుతున్నారు. కల్తీ ఆహార పదార్థాలను నిరోధిం చాల్సిన సంబంధిత శాఖ అధికా రులు తమకేమీ పట్టనట్లు తమ కంట పడనట్లు కళ్ళున్నా చూడ లేని పరిస్థితుల్లో ఉన్నారన్న ఆరో పణలు వెలువెత్తుతున్నాయి. అడ పా, దడపా తనిఖీలు చేస్తూ ఆహా ర కల్తీ నిరోధక శాఖ అధికారులు చేతులు దులుపుకుం టున్నా రని పలువురు విమర్శలు చేస్తు న్నారు. అధికారుల నిఘా నిద్రపోతుం డడంతో కల్తీ మాత్రం దర్జాగా సాగిపోతోంది.

ఫాస్ట్ ఫుడ్ సెంటర్లు : పట్టణంలో అన్ని ప్రధాన కూడల్లో కలిపి వందల సంఖ్యలో ఉన్నాయి. ఏదైనా ఒక అంశం గురించి వచ్చినప్పుడు గల్లీ నుండి ఢిల్లీ వరకు అంటారు. ఫాస్ట్ ఫుడ్ సెంటర్ల విషయంలో సీన్స్ రివర్స్ అయిందని చెప్పవచ్చు. ఢిల్లీ నుంచి గల్లి వరకు అనాల్సిందే. ఫాస్ట్ ఫుడ్ సెంటర్లు ఉదయం 11 గంటల నుంచి రాత్రి 11 గంటల వరకు అందుబాటులో ఉండడంతో ఫాస్ట్ ఫుడ్ అలవాటు పడి అనేక ఆరోగ్య సమస్యలు ఎదుర్కొంటూ అనారోగ్యాలకు గురవుతూ ఆసుపత్రులలో చేరి వేలకు వేలు కట్టి ఆర్థికంగా నష్టపోతున్నారు. అక్కడక్కడ పదార్థాల తయారీలో నాణ్యత ప్రమా ణాలను పాటించని హెూటళ్లు, రెస్టారె ం ట్లు, ఫాస్ట్ ఫుడ్ సెంటర్లపై ఎప్పుడో ఒకసారి దాడులు నిర్వ హించినా వాటిపై చర్యలు ఉండవు. ఇదేమని ఆరా తీస్తే ఏదో ఓ కహానీ చెప్పి మమ అనిపి స్తున్నారు. ఆహార కల్తీ నిరోధక శాఖలో పని చేస్తున్న కొందరు అధికా రులు నెలవారి ముదు పులను పుచ్చు బట్టే తనిఖీలు చేపట్టడం లేదన్న ఆరోపణలు,

బాహాటంగానే వినిపిస్తున్నాయి: కల్తీ నిరోధక శాఖ అధికారుల బాధ్యతారాహిత్యం వల్ల ప్రజల ఆరోగ్యానికి ముప్పు వాటిల్లుతోందని చెప్పవచ్చు. ఎక్కడ కల్తీ., ఎందులో కల్తీ జరుగుతోంది? విధి నిర్వహణలో అధికారులకు ఎందుకింత నిర్లక్ష్యం. కల్తీకి చేస్తున్న కేటు గాళ్లను ఎందుకు పట్టుకోవడం లేదు. డబ్బులున్న వారికి చట్టాలు, చుట్టాలా? కల్తీపై కఠినమైన చట్టాలు తీసుకవస్తూ ప్రజా ఆరోగ్యానికి నడుంబిగించాలని, కల్తీ పదార్థాలపై ప్రజలకు అవగాహన కల్పిస్తూ కల్తీలకు పాల్పడుతున్న పాపాల బైరవులకు శిక్షలు విధించాలని పలువురు తమ అభిప్రాయాన్ని వ్యక్తం చేస్తున్నారు.

దీపావళికి మహిళలకు ఉచితంగా గ్యాస్ సిలిండర్లు

విశాలాంధ్ర-రామగిరి: వంద రోజుల్లో ఎక్కువ హామీలను నెరవేర్చిన ఈ ప్రభుత్వం, త్వరలో మిగిలిన వాటిని కూడా అమలు చేస్తుందని రాప్తాడు ఎమ్మెల్యే పరిటాల సునీత అన్నారు. ఇది మంచి ప్రభుత్వం కార్యక్రమంలో భాగంగా రామగిరి మండలంలోని కుంటిమద్ది, గంగంపల్లి, మాధాపురం, కేజీ కుంట, నసనకోట, దుబ్బార్లపల్లి, తిమ్మాపురం, గరిమేకలపల్లి గ్రామాలలో ఆదివారం వంద రోజుల్లో ప్రభుత్వం అమలు చేసిన సంక్షేమ అభివృద్ధి కార్యక్రమాలను వివరించారు. అనంతరం ఏర్పాటు చేసిన కార్యక్రమంలో పరిటాల శ్రీరామ్ జన్మదిన వేడుకల సందర్భంగా కేక్ కట్ చేసి సంబరాలు చేసుకున్నారు. ఈ సందర్భంగా పరిటాల సునీత మాట్లాడుతూ గతంలో ఒక్క ఛాన్స్ అంటూ అధికారంలోకి వచ్చిన జగన్ రెడ్డి రాష్ట్రాన్ని నాశనం చేశాడని విమర్శలు చేశారు. వచ్చే దీపావళి నుంచి మహిళలకు ఉచితంగా మూడు గ్యాస్ సిలిండర్లు అందించే కార్యక్రమాన్ని అమలు చేస్తామన్నారు. అమ్మకు వందనం కార్యక్రమాన్ని కూడా త్వరలోనే అమలు చేయనున్నట్లు తెలిపారు. ఈసందర్భంగా చెన్నేకొత్తపల్లి మండలం బసంపల్లి గ్రామస్థులు విజయవాడ వరద బాధితుల సహాయార్థం రూ. 36 వేలు సీఎం సహాయనిదికి అందజేయాలని ఎమ్మెల్యేకు ఇచ్చారు. కార్యక్రమంలో ఎంపిడీఓ రాజగోపాల్, తహశీల్దార్ ఖలీల్, బీసీ సెల్ కుంటిమద్ది రంగయ్య, కన్వీనర్ సుధాకర్, రామమూర్తి నాయుడు, ప్రధాన కార్యదర్శి మారుతి, తెలుగు యువత లింగా శ్రీధర్ తదితరులు పాల్గొన్నారు.

కళాశాలలో అధ్యాపకులను నియమించండి

విశాలాంధ్ర-రొళ్ల: మండలంలోని స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 2024 విద్యా సంవత్సరం నుండి ఇంటర్మీడియట్ గ్రూపులో బైపీసీ, ఎంపీసీ, సీఈసీ కోర్సులను ప్రారంభించారని, కాని అధ్యాపకులను నియమించకపోవడంతో తీవ్ర ఇబ్బంది పడుతున్నామని కళాశాల విద్యార్థులు వారి తల్లిదండ్రులు స్కూల్ కమిటీ సభ్యులు మడకశిర నియోజకవర్గ ఎమ్మెల్యే రాజు దృష్టికి తీసుకు వెళ్లారు. కళాశాల ప్రారంభమై నాలుగు నెలల అయినప్పటికీ అధ్యాపకులులేని కారణంగా తమ చదువులకు ఆటంకం కలుగుతుందని విన్నవించారు.

పేదలకు సేవ చేయడంలో ఉంటుంది..

విశాలాంధ్ర-ధర్మవరం: పేద ప్రజలకు సేవ చేయుటలో లయన్స్ క్లబ్ ఎల్లప్పుడూ ముందంజ లోనే ఉంటుందని లయన్స్ క్లబ్ అధ్యక్షులు వేణుగోపాలాచార్యులు, కార్యదర్శి రమేష్ బాబు, కోశాధికారి నాగేంద్ర తెలిపారు. ఈ సందర్భంగా పట్టణంలోని ప్రభుత్వ బాలుర ఉన్నత పాఠశాలలో ఉచిత కంటి వైద్య శిబిరమును నిర్వహించారు. అనంతరం వారు మాట్లాడుతూ ఇప్పటికే లైన్స్ క్లబ్ ద్వారా దాదాపు 60 వేల మందికి పైగా ఉచితంగా కంటి ఆపరేషన్‌ల తోపాటు అద్దాలను పంపిణీ చేయడం జరిగిందని తెలిపారు.పళ్లెం వేణు గోపాల్, మేటికల కుల్లయప్ప, గూడూరు రాజగోపాల్, సాగ సురేష్, చందా నాగరాజు, రాధాకృష్ణ ,వెంకటేష్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

విద్యుత్ అధికారుల నిర్లక్ష్యానికి వ్యక్తి బలి

విశాలాంధ్ర - కళ్యాణ దుర్గం టౌన్: పట్టణం లో విద్యుదా ఘాతానికి గురై, తీవ్రగాయాలతో వ్యక్తి చికిత్స పొందు తున్న సంఘటన ఆది వారం చోటు చేసు కుంది. పట్టణానికి చెందిన లోకేష్ దినసరి కూలీగా విద్యుత్ శాఖలో పని చేస్తున్నారు. ఆదివారం పట్టణంలోని ఆర్టీసీ బస్టాండ్ సమీపంలో ట్రాన్స్‌ఫార్మర్ విషయంలో లైన్మెన్ ఆదేశాల మేరకు లోకేష్ విధులు నిర్వహించడానికి విద్యుత్ స్థంభం ఎక్కారు. ప్రమాదవశాత్తు విద్యుదాఘాతానికి గురై తీవ్ర గాయాల పాలయ్యాడు. స్థానికులు గమనించి హుటాహుటిన స్థానికి ప్రభుత్వ ఆసుపత్రికి చికిత్స నిమిత్తం తరలించారు. ఈ సంఘటనపై విశాలాంధ్ర విద్యుత్ అధికారులను వివరణ కోరగా.. అతనితో మాకు ఎలాంటి సంబంధం లేదని విద్యుత్ అధికారులు నిర్లక్ష్య సమాధాన మిచ్చారు. విద్యుత్ అధికారుల నిర్లక్ష్యానికి లోకేష్ ఆసుపత్రి పాలవ్వగా, ఈ సంఘటనపై కుటుంబీకులు శోకసంద్రంలో మునిగిపోయారు. దినసరి కూలీ లోకేష్‌ను ఆదుకోవాలని స్థానిక ప్రజలు కోరుతున్నారు.

ఇచ్చిన హామీలను నెరవేర్చడమే ధ్యేయం

విశాలాంధ్ర-కొత్తచెరువు: ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు దశలవారీగా ప్రజలకు అమలు చేయడం జరుగుతుందని పుట్టపర్తి ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి, మాజీ మంత్రి పల్లె రఘునాథరెడ్డి తెలిపారు. మండల పరిధిలోనే మరుకుంట పల్లి గ్రామంలో అత్యంత ఆధునీకరణగా నిర్మించిన కుటెమ్మ దేవి ఆలయంలో పూజలు నిర్వహించారు. జిల్లా అధికార ప్రతినిధి ఎస్ శ్రీనివాసులు, టౌన్ కన్వీనర్ వలిపి శ్రీనివాసులు, మాజీ జెడ్పీటీసీ లక్ష్మీనారాయణ, మాజీ సర్పంచ్ రమేష్ రెడ్డి, టీడీపీ నాయకులు కాంట్రాక్టు లక్ష్మీనారాయణ, వెంకట్ నారాయణ రెడ్డి, పెద్దన్న, ఎస్.వంశీ కిషోర్, నల్లమడ శంకర్, వెంకట నాయుడు తదితరులు పాల్గొన్నారు.

కంపచెట్ల తొలగింపు...



విశాలాంధ్ర-రొళ్ల: మండల పరిధిలోని కాకి గ్రామం నుండి కె.బ్యాడ గేరి వరుకు, కర్ణాటక బార్డర్ రంటవల గ్రామం వరుకు రోడ్డుకు ఇరు వైపులా ఉన్న కంపచెట్లు పెరగడంతో ప్రజలు గ్రామాలకు వెళ్లడానికి తీవ్ర ఇబ్బంది పడుతున్నారు. ఈ విషయాన్ని గమనించిన కాకి సర్పంచ్ లక్ష్మమ్మ, బ్యాడేగేరి లోకేష్, బసవరాజు, మాజీ సర్పంచ్ నాగేంద్ర, వైస్ సర్పంచ్ ఎల్‌కే పల్లి రాజు, ఎంపీటీసీ లక్ష్మి యరగుంటేశ్వర వారు స్వంత ఖర్చులతో జేసీబీ సహాయంతో రోడ్డుకు ఇరువైపులా ఉండే కంప చెట్లను తొలగించారు. దీంతో ఆయా గ్రామాల ప్రజలు హర్షం వ్యక్తం చేశారు.

పేద ప్రజలకు వైద్యం చేయడమే సంతృప్తి

విశాలాంధ్ర-ధర్మవరం: పేద ప్రజలకు వైద్యం చేయడంలో నిజ మైన సంతృప్తి ఉందని శ్రీ చౌడే శ్వరి దేవి ఆలయ అభివృద్ధి సంఘం వారు అన్నారు. ఈ శిబిరం చైర్మన్ డివి వెంకటేశులు, అధ్యక్షులు బంధనాదం రమణ, కార్యదర్శి సిరివెళ్ల రాధాకృష్ణ, సహ కార దర్శి బండి నాగరాజు మాట్లాడుతూ పట్టణంలోని తొగటవీధిలో శ్రీ శాంత కళ చౌడేశ్వరి దేవి ఆలయంలో 103వ ఉచిత వైద్య శిబిరమును నిర్వహించడం జరిగిందని తెలిపారు. ప్రముఖ డా.జైదీప్ నేత, డా.వెంకటేశులు, డా.సతీష్, డా.విట్టల్ 260 మందికి వైద్య చికిత్స లను అందిస్తూ, ఆరోగ్యం పట్ల తీసుకో వలసిన జాగ్రత్తలను తెలిపారు. డైరెక్టు మేకల శివయ్య, బండి ఆంజనేయులు, బందనాదం చిన్నికృష్ణ, పెద్దకోట్ల భాస్కర్, పెద్దకోట్ల విజయ్, ఫిజియోథెరపీ డాక్టర్ వినయ్ కుమార్, బండి పవన్, సాయి, సుశీలమ్మ, దాసరి వేణు పాల్గొన్నారు.

నేటి నుంచి యోగా శిక్షణా తరగతులు

విశాలాంధ్ర-రొళ్ల: మండలంలోని స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో నేటి నుంచి నవంబర్ 10వ తేదీ వరకు యోగా శిక్షణ తరగతులు నిర్వహిస్తున్నట్లు ఎం.ముద్దరాజు, మహదేవప్పలు తెలిపారు. యోగా శిక్షణ తరగతుల్లో పాల్గొనే వారికి ఆదివారం సాయంత్రం జిల్లా పరిషత్ పాఠశాలలో అవగాహన కార్యక్రమం నిర్వహిస్తారన్నారు. ఈ నెల 23 సాయంత్రం శిక్షణ తరగతుల్లో పాల్గొనే వారు పేర్లు నమోదు చేసుకోవాలన్నారు. శిక్షణార్థులకు ఉదయం 5:30 నుంచి 7 గంటల వరుకు యోగా శిక్ష తరగతులు ఉంటాయని, పురుషులు, మహిళలు ఈ శిక్షణా తరగతుల్లో పాల్గొనాలన్నారు. మండల ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని వారు కోరారు.

జగన్‌కు దేవుడే గుణపాఠం చెబుతాడు

విశాలాంధ్ర-పెనుకొండ: హిందువుల మనోభావాలు దెబ్బతీసిన మాజీ సీఎం జగన్ మోహన్ రెడ్డికి దేవుడే గుణపాఠం చెబుతాడని రాష్ట్ర బీసీ సంక్షేమ చేనేత శాఖామంత్రి సవిత అన్నారు. మండల రెవెన్యూ డివిజన్ కార్యాలయంలోని భువన విజయం సమావేశ భవనం నందు ఆదివారం గొందిపల్లి రైతులకు భూ నష్టపరిహార చెక్కుల పంపిణీ కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా రాష్ట్ర బీసీ సంక్షేమ చేనేత శాఖామంత్రి సవితమ్మ హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ వైఎస్ జగన్మోహన్ రెడ్డి అన్ని వర్గాల వారిని మోసం చేశారన్నారు. పైకి మంచివాడిలా నటిస్తూ రాష్ట్ర ప్రజలందరి మనోభావాలను దెబ్బ తీశారన్నారు. ఈ కార్యక్రమంలో టీడీపీ జిల్లా అధ్యక్షులు అంజనప్ప, మాజీ సర్పంచులు, అధికారులు రైతులు, పాల్గొన్నారు.

వైద్య సేవలు మరింత విస్తరింప చేస్తాం

విశాలాంధ్ర-ధర్మవరం: పట్టణ గ్రామీణ ప్రాంతాలలో ఉండే వృద్ధులకు మరింత వైద్య చికిత్స లను విస్తరింప చేస్తామని అవార్డు గ్రహీత డాక్టర్ సత్య నిర్ధారన్ తెలిపారు. పట్టణం లోని మెహర్ బాబా సెంటర్లో మెహర్ బాబా ప్రేమికులు, కమిటీ వారు అభినందన సభను ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా అనంతపూర్ నుంచి స్టార్ హెల్త్ ఇన్సూరెన్స్ డెవలప్మెంట్ ఆఫీసర్ నరసింహ పాల్గొన్నారు. అనంతరం డాక్టర్ సత్య నిర్ధారణను మెహర్ బాబా వారు ఘనంగా అభినందిస్తూ సత్కరించారు. తదుపరి ముఖ్యఅతిథి నరసింహ మాట్లాడుతూ సేవా కార్యక్రమాలలో భవిష్యత్తులో మరింత పటిష్టంగా తమవంతు సహాయ సహకారాలు అందిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో కృష్ణమూర్తి, వెంకటేశు, రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

స్వచ్ఛభారత్ కార్మికుల నూతన కమిటీ ఏర్పాటు

విశాలాంధ్ర-ధర్మవరం: ప్రభుత్వ పాఠశాలలయందు పని చేస్తున్న స్వచ్ఛభారత్ కార్మికులచే సీఐటీయూ ఆధ్వర్యంలో నూతన కమిటీ ఏర్పాటు చేయడం జరిగినది. ఈ సందర్భంగా సీఐటీయూ మండల కన్వీనర్ జేవీ రమణ, టి.అయూబ్ ఖాన్, ఎల్ ఆది నారాయణ మండల కో కన్వీనర్లు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్రభుత్వ పాఠశాలల పరిశుభ్రత కోసం స్వచ్ఛభారత్ కార్మికులు అనే అందమైన పేరు పెట్టి కార్మికులకు ఇవ్వాల్సిన వేతనాలు ఇవ్వకుండా కార్మికులను వేధిస్తున్నారని, పేరు గొప్ప ఊరు దిబ్బ అన్నట్లుగా ఉందని ఆవేదన వ్యక్తం చేశారు. పేరుకు మాత్రం స్వచ్ఛభారత్ కార్మికులు కానీ వారి జీవితాలలో సేవ తప్ప వారి కుటుంబాలకు ఎలాంటి సంతృప్తి లేదని మండిపడ్డారు. ఇప్పటికైనా కార్మికులకు పెండింగ్‌లో ఉన్న ఆరు నెలల వేతనాలను వెంటనే చెల్లించాలని, వారి ఇబ్బందులను తొలగించాలని, కనీస వేతనం అమలు చేయాలని, ఉద్యోగ భద్రత కల్పించాలని, ప్రభుత్వాని డిమాండ్ చేశారు. సోమవారం గ్రీవెన్స్ డే సందర్భంగా ఆర్డీవో ఆఫీస్ వద్ద నిరసన కార్యక్రమం చేపట్టడం జరుగుతుందని వారు తెలిపారు. ఐ.లక్ష్మీదేవి అధ్యక్షురాలిగా, కె.నాగవేణి కార్యదర్శిగా, శ్రీ లక్ష్మి కోశాధికారిగా, కమిటీ సభ్యులుగా తొమ్మిది మందిని ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ పాఠశాలల ఆయాల సంఘం నాయకురాలు జయమ్మ, భాగ్యమ్మ, ముంతాజ్ తదితరులు పాల్గొన్నారు.

మెరుగైన వైద్య సేవలు అందించడమే ధ్యేయం

విశాలాంధ్ర - అగళి : గ్రామీణ ప్రాంతంలోని ప్రతి పేదవాడికి మెరుగైన వైద్య సేవలు అందించడమే ధ్యేయంగా చంద్రబాబు ప్రభుత్వం పని చేస్తుందని ఎమ్మెల్యే ఎంఎస్ రాజు తెలిపారు. స్థానిక ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో రూ.50లక్షల వ్యయంతో అదనపు గదుల నిర్మాణానికి నిధులు మంజూరు కావడంతో భవన నిర్మాణానికి ఆదివారం ఎమ్మెల్యే ఎంఎస్ రాజు భూమి పూజ చేశారు. అనంతరం ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని సందర్శించి రికార్డులను పరిశీలించారు. నియోజకవర్గంలో చాలామంది కూలీ పనులు చేసుకుంటూ ఆర్థికంగా వెనుకబడి ఉన్నారని, ప్రైవేట్ ఆసుపత్రులను ఆశ్రయించకుండా సత్వర వైద్యం అందించేలా వైద్యులు చూడాలన్నారు. రాష్ట్ర కార్యదర్శి శ్రీనివాస్ మూర్తి, క్లాస్-1 కాంట్రాక్టర్ జయప్ప, జడ్పీటీసీ ఉమేష్, రాష్ట్ర వక్కలిగా కన్వీనర్ వీఎం పాండు రంగప్ప, కన్వీనర్ కుమార్ స్వామి, తహశీల్దార్ సుబ్బారావు, మాజీ సింగల్ విండో అధ్యక్షులు శ్రీనివాస్, మండల ప్రధాన కార్యదర్శి జిల్లా వాల్మీకి సంఘం ఉపాధ్యక్షులు రమేష్, మాజీ సర్పంచ్ శివకుమార్, రవికుమార్, నియోజకవర్గ డాక్టర్ సెల్ అధ్యక్షులు కొంకల్లు కృష్ణమూర్తి, మాజీ ఎంపీపీ నరసింహప్ప, సర్వేయర్ హనుమంత రాయప్ప, నాయకులు నాగోజి తదితరులు పాల్గొన్నారు.

అట్టహాసంగా పరిటాల శ్రీరామ్ జన్మదిన వేడుకలు

విశాలాంధ్ర-ధర్మవరం: నియోజకవర్గ ఇన్చార్జ్ పరిటాల శ్రీరామ్ జన్మదిన వేడుకలు అట్టహాసంగా జరిగాయి. పట్టణంలోని గాంధీ నగర్‌లోని పార్టీ కార్యాలయం వద్ద టీడీపీ శ్రేణులు కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలిపారు. ప్రభుత్వ ఆసుపత్రిలో రోగులకు పండ్లు, బ్రెడ్లు పంపిణీ చేశారు. పట్టణంలో వాడవాడలా పండుగ వాతావరణంలో టీడీపీ నాయకులు శ్రీరామ్ జన్మదిన వేడుకలు నిర్వహించారు. తొలుత పరిటాల శ్రీరామ్ పేరిట ప్రత్యేక పూజలను ఆలయాల్లో నిర్వహించారు. తదుపరి టిడిపి శ్రేణులు పట్టణంలో పలు కూడలిలో ర్యాలీగా ఎన్టీఆర్ సర్కిల్‌కి వరకు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు కమతం కాటమయ్య, పరిసే సుధాకర్, పని కుమార్, పురుషోత్తం గౌడ్, సంద రాఘవ, భీమనేని ప్రసాద్ నాయుడు, నాగురు హుస్సేన్, రాళ్లపల్లి షరీఫ్, జింకా పురుషోత్తం, మాధవరెడ్డి, షీలా మూర్తి, తలారి చంద్రమోహన్ బాబు, మాదన సుబ్బయ్య పాల్గొన్నారు.

ధాతృత్వం చాటుకున్న టీం సందారాఘవ సభ్యులు

విశాలాంధ్ర-ధర్మవరం: పరిటాల శ్రీరామ్ జన్మదినం సందర్భంగా సందారాఘవ టీం సభ్యుల ఆధ్వర్యంలో ధర్మవరం పట్టణంలో పలు సామాజిక సేవా కార్యక్రమాలు నిర్వహించారు. ప్రముఖ పట్టు చీరల వ్యాపారవేత్త సందా రాఘవ సూచనల మేరకు గాంధీనగర్‌లో అర్బన్ ప్రైమరీ హెల్త్ సెంటర్‌లో ఎండ వేడిమిని తట్టుకునే కొన్ని రకాల మందులను, ఇంజక్షన్లను భద్రపరచుకోవడానికి 20 వేల రూపాయల విలువ గల ఫ్రిడ్జ్‌ను అర్బన్ ప్రైమరీ హెల్త్ సెంటర్‌కు సందా రాఘవ టీం సభ్యులు వితరణ చేశారు. ధర్మవరం పట్టణ సమీపానగల గొట్లూరు వద్ద అనాధాశ్రమానికి పరిటాల శ్రీరామ్ జన్మదినాన్ని పురస్కరించుకొని రూ.10 వేలను వృద్ధాశ్రమ అధినేత చంద్రకు టీం సభ్యులు అందజేశారు.

సైకిల్‌తోనే ఆరోగ్యం

విశాలాంధ్ర-ధర్మవరం: సైకిల్‌తోనే చక్కటి ఆరోగ్యం లభిస్తుందని ధర్మవరం సైకింగ్ అండ్ వాకర్స్ క్లబ్ ఆంధ్ర ప్రదేశ్ పొల్యూషన్ కంట్రోల్ బోర్డ్ నిర్వాహకులు తెలిపారు. ఈ సందర్భంగా ఉదయం అధిక సంఖ్యలో సైకిల్‌తో విద్యార్థులు, యువకులు, వచ్చేంత సేవా సంస్థ నాయకులు, రిటైర్డ్ ఉద్యోగులు పాల్గొని సైకిల్‌ని తొక్కి తమ నినాదాన్ని తెలియజేశారు. ఈ కార్యక్రమాన్ని ట్రాఫిక్ ఎస్ఐ వెంకటరాముడు జెండా ఊపి ప్రారంభించారు. అనంతరం నిర్వాహకులు, డీసీవీసీ సభ్యులు మాట్లాడుతూ ఇంతకుముందు వాక్ ఏ థాన్ అని లాంగ్ వాకింగ్ కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగిందని, అప్పుడు ఆ కార్యక్రమం విజయవంతం అయిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో బీఎస్ఆర్ పురపాలక బాలుర ఉన్నత పాఠశాల హెచ్ఎం రాంప్రసాద్, ఆంధ్రప్రదేశ్ పొల్యూషన్ కంట్రోల్ బోర్డు సభ్యులు, డీసీవీసీ గౌరవాధ్యక్షులు గోరకాటి పెద్దారెడ్డి, అధ్యక్షులు బాబా ఫక్రుద్దీన్, సభ్యులు సుజిత్ కిషోర్, ఓం ప్రసాద్, జబీబుల్లా, సురేష్, ఉదయ్ పాల్గొన్నారు.

సీపీఐ, టీడీపీ నాయకుల ఆధ్వర్యంలో రూరల్ సీఐకి ఘన సన్మానం

విశాలాంధ్ర-ముదిగుబ్బ: పట్టణంలో ఇటీవల కాలంలో ఎన్నడూలేని విధంగా రూరల్ సీఐ శ్యాం రావు ట్రాఫిక్ నివారణకు కట్టుదిట్టమైన చర్యలు చేపట్టడంతో ఆదివారం సీపీఐ మండల కార్యదర్శి చల్లా శ్రీనివాసులు ఆధ్వర్యంలో స్థానిక సీపీఐ, టీడీపీ నాయకులు, సీఐ శ్యామ్ రావును ఘనంగా సన్మానించారు. సీపీఐ నాయకులు చల్లా శ్రీనివాసులు, తిప్పయ్య, రాధాకృష్ణ, తుమ్మల చెన్నప్ప ప్రసాద్ నాయక్‌లతో, పాటు టీడీపీ నాయకులు చల్లా రంగయ్య, దాడి తోట భాస్కర, సుధాకర్, లింగుట్ల వెంకట రాముడు, అమిలినేని రామాంజనేయులు తదితరులు సీఐ శ్యామ్ రావును ఆయన కార్యాలయంలో కలిసి ఆయనకు శాలువా కప్పి పూలమాలతో ఘనంగా సత్కరించారు.

మండల వైసీపీ కన్వీనర్ ఎంపిక

(04) **విశాలాంధ్ర-పెనుకొండ:** మండల వైసీపీ కన్వీనర్‌గా తనను జిల్లా వైసీపీ అధ్యక్షురాలు ఉషశ్రీ చరణ్ ఎంపిక చేసి ఉత్తర్వులు జారీ చేశారని సీనియర్ వైసీపీ నాయకుడు పి.సుధాకర్ రెడ్డిని తెలిపారు. సుధాకర్ రెడ్డి మాట్లాడుతూ పార్టీ అధిష్టానం, వైసీపీ జిల్లా అధ్యక్షురాలు తన మీద నమ్మకంతో పదవీ బాధ్యతలు అప్పగించినందున పార్టీ కార్యకర్తలకు, నాయకులకు అందుబాటులో ఉండి, పార్టీ అభివృద్ధి కోసం కృషి చేస్తానని ఆయన తెలిపారు.

::// సంక్షిప్త సమాచారము //::

వైసీపీకి సభ్యత్వానికి రాజీనామా

విశాలాంధ్ర-ధర్మవరం: వైసీపీ సభ్యత్వానికి తాను రాజీనామా చేస్తున్నట్లు జిల్లా యూత్ వింగ్ జనరల్ సెక్రెటరీ యు.వెంకట రంగారెడ్డి తెలిపారు. తన వ్యక్తిగత కారణాల సందర్భంగా పార్టీకి రాజీనామా చేస్తున్నానని ఆయన వెల్లడించారు.

మరమగ్గాల పర్యవేక్షణ అధికారి నియామకం

విశాలాంధ్ర-ధర్మవరం: నియోజకవర్గానికి మరమగ్గాల పర్యవేక్షణ అధికారిగా ఐజయ్యను నియమిస్తున్నట్లు ఎన్ఫోర్స్మెంట్ తిరుపతి, డిప్యూటీ డైరెక్టర్ రాజారావు తెలిపారు. మరమగ్గాలను నిత్యం పర్యవేక్షణ చేయడం జరుగుతుందని, ధర్మవరం ముఖ్య కేంద్రంగా ఐజయ్యను చేనేత జౌళి శాఖ మంత్రివర్యులు సవిత ఆదేశాను ప్రకారం నియమించడం జరిగిందని తెలిపారు. వీరు నిరంతరం ధర్మవరం కేంద్రంగా మరమగ్గాలను తనిఖీ చేస్తారని తెలిపారు. పవర్లూమ్స్ సమస్యలు, పవర్ లూమ్స్ రిజర్వేషన్ అక్ట్ ఉల్లంఘన, వయలేషన్ గురించి ఐజయ్య సెల్ నెంబర్ కు 7396034586కు సంప్రదించ వచ్చునని తెలిపారు. ఈ అవకాశాన్ని చేనేతలు సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు

ఘనంగా పరిటాల శ్రీరామ్ జన్మదిన వేడుకలు

విశాలాంధ్ర - తాడిమర్రి: మండల కేంద్రంలో కురుబవీధిలో ఆదివారం పరిటాల శ్రీరామ్ జన్మదిన వేడుకలు అంగరంగ వైభవ నిర్వహించారు. మాజీ ఎంపీటీసీ ఆకులేటి అశ్వత్, పూల ఓబయపల్లి, తాడిమర్రి తెలుగు మహిళా నాయకురాలు రేణుక, ధర్మవరం బీజేపీ అసెంబ్లీ ఇంచార్జ్ గంగులకుంట గోపాల్ రెడ్డి, మండల టీడీపీ నాయకులు రామానాయుడు రవీంద్రారెడ్డి, దుర్గప్ప, బీజేపీ పోతలయ్య తదితర నాయకులు కార్యకర్తలు కలిసి తాడుమర్రి గ్రామంలో కురుబ వీధిలో పరిటాల శ్రీరామ్ జన్మదిన వేడుకలు నిర్వహించారు.

రిజర్వాయర్‌కు కృష్ణా నీటిని విడుదల చేయండి

విశాలాంధ్ర-పుట్టపర్తి: నియోజకవర్గంలోని బుక్క పట్నం చెరువు, మారాలా రిజర్వాయర్‌కు జీడీపల్లి రిజర్వాయర్ నుంచి కృష్ణా నీటిని విడుదల చేయాలని రాష్ట్ర సాగునీటి శాఖ మంత్రి నిమ్మల రామానాయుడును నియోజకవర్గ ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి కోరారు. ఆదివారం అనంతపురంకు విచ్చేసిన మంత్రిపా ఆర్ అండ్ బీలో పుట్టపర్తి ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డితో పాటు మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి మర్యాద పూర్వకంగా కలిశారు. నియోజకవర్గంలోని 195 చెరువులకు నీటిని అందించే ఎత్తిపోతల పథకానికి నిధులు కేటాయించాలని ఈ సందర్భంగా విన్నవించారు. ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్లి పుట్టపర్తి నియోజకవర్గంలోని 195 చెరువులకు నీళ్లు ఇచ్చే విషయంలో ఎమ్మెల్యే కోరిన విధంగా నిధుల కేటాయింపుకు తప్పకుండా కృషి చేస్తానని రామానాయుడు హామీ ఇచ్చారు. అనంతరం తొలిసారి ఉమ్మడి అనంతపురం జిల్లాకు విచ్చేసిన సాగునీటి శాఖ మంత్రి నిమ్మల రామానాయుడుని వారు శాలువా కప్పి సన్మానించారు.

దుర్గాదేవి ఉత్సవాలు ఘనంగా నిర్వహిద్దాం..

విశాలాంధ్ర-లేపాక్షి : దుర్గాదేవి దసరా నవరాత్రి ఉత్సవాలను ఈ ఏడాది అత్యంత ఘనంగా నిర్వహిస్తామని ఆలయ కమిటీ చైర్మన్ కరణం రమా నందన్ టిడిపి మండల కన్వీనర్ జయప్ప గ్రామ సర్పంచ్ ఆదినారాయణ తెలిపారు. ఆనవాయితీగా వస్తున్న దసరా పండుగ దుర్గాదేవి నవరాత్రి ఉత్సవాలను పెద్ద ఎత్తున విజయవంతం చేయాలని ఆయన కోరారు. ఆదివారం ఉదయం లేపాక్షి ఆలయంలో అక్టోబర్ 3 నుండి 12వ తేదీ వరకు జరిగే ఉత్సవాలపై చైర్మన్ అధ్యక్షతన గ్రామ ప్రజలు, పెద్దలు, దేవాదాయ ధర్మాదాయ శాఖ అధికారులు సమావేశం నిర్వహించారు. భక్తులకు పర్యాటికులకు యాత్రికులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా దేవాలయంలో దర్శనంతో పాటు అమ్మవారిని ప్రతిరోజు ఓ ప్రత్యేక అలంకరణలో ఏర్పాటు చేసినట్లు అంతేకాకుండా వృద్ధులు దివ్యాంగులకు ప్రత్యేకంగా దర్శన ఏర్పాట్లు చేస్తున్నట్లు సభ్యులు తెలిపారు.

ఘనంగా కేజీబీవీ పాఠశాల 15వ వార్షికోత్సవం

విశాలాంధ్ర-రొళ్ల: మండల పరిధిలోని ఆవినకుంట గ్రామంలో గల కస్తూర్బా గాంధీ పాఠశాల, జూనియర్ కళాశాల 15వ వార్షికోత్సవాన్ని ఎస్‌వో మున్వర్ జాన్ అధ్యక్షతన ఆదివారం ఘనంగా జరుపుకున్నారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా మండల టీడీపీ కన్వీనర్ దాసిరెడ్డి హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కేజీబీవీ పాఠశాలలో విద్యార్థినిలు ఎంతో క్రమశిక్షణతో, పాఠశాల ఆవరణాన్ని పరిశుభ్రంగా ఉంచుకున్నారన్నారు. ఈ కార్యక్రమంలో టీఎన్‌టీయూసీ గురుమూర్తి, ఎంపీపీ కవిత విజయరంగేగౌడ్, జెడ్పీటీసీ అనంతరాజు, టీడీపీ కార్యదర్శి ఈరన్న, రామకృష్ణ, భరత్, యోగానంద్, నాగేంద్ర, మారన్న, వెంకటేష్, మూర్తి, నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

నారాయణ సేవలో పేదలకు అన్నదానం

విశాలాంధ్ర- పెనుకొండ: సంతకు వచ్చిన వివిధ గ్రామాల ప్రజలకు, పేదలకు యాచకులకు అయ్యప్ప స్వామి గుడి వద్ద ఆదివారం నారాయణ సేవలో భాగంగా 200 మందికి అన్నదాన వితరణ, తాగునీరు అందజేశారు. ఈ కార్యక్రమానికి నల్లగొండ రాయునిపల్లి వెంకటేశులు భార్య కీర్తిశేషులు కృష్ణవేణి జ్ఞాపకార్థం ఈ సేవా కార్యక్రమాన్ని జరిపారు. ఈ కార్యక్రమంలో సత్యసాయి తాలూకా సేవా సమితి అధ్యక్షులు శంకర్ తెలిపారు.

మరిన్ని వార్తలు E-PAPERలో...